జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | ఆదివారం 28 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 335 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు, సూర్యోదయం : 5:29 సూర్యాస్తమయం : 6:32 చంద్రోదయం: 5:20 , చంద్రాస్తమయం : 4:40 , పంచాంగం : తిథి : శుద్ధ చతుర్థి రా. 2:16 వరకు, తర్వాత పౌర్ణమి, నక్షత్రం: జ్యేష్ఠ రా. 1:08 వరకు, తర్వాత మూల, యోగం : శుభం మ. 2:18 వరకు, తర్వాత శుక్లం, కరణం : గరజి మ. 1:16 వరకు, తర్వాత వణిజ రా. 2:16 వరకు, తర్వాత భద్ర

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అన్నదాత వెనుకడుగు..

దాటుతున్న అదును ..రైతన్నలో ఆందోళన

ముదిరిపోతున్న నారుమడులు

రంగారెడ్డి జిల్లాలో తగ్గిన సాగు విస్తీర్ణం

ట్యాంకర్లతో ఎండుతున్న పంటలకు నీరుపోస్తూ..



**ఇబ్రహీంపట్నం**

వానకాలంలో వరుణుడు మొహం చాటేయడంతో అన్నదాతల్లో రోజురోజుకూ అసహనం పెరిగిపోతున్నది. అదును దాటుతున్నా వర్షాలు కురియకపోవడంతో పంటలేసేందుకు సిద్ధం చేసిన దుక్కులు వెక్కిరిస్తున్నాయి. నాటేందుకు సిద్ధంగా ఉన్న నారుమడులు ముదిరిపోతున్నాయి. ఈ పరిస్థితిలో అన్నదాత వర్షాల కోసం దీనంగా ఎదురుచూస్తున్నాడు. సాధారణ వర్షపాతంలో సగం కూడా నమోదు కాకపోవడంతో వర్షాకాల పంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. జూన్‌లో కురిసిన అంతంత మాత్రం వానలకు కొందరు రైతులు పత్తి, మొక్కజొన్న వేసినా.. ఆ తర్వాత వర్షాలు కురియకపోవడంతో మొలకెత్తిన పంటలు కూడా ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితిలో పలుచోట్ల రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి ఎండిపోతున్న పంటలకు పోసి ప్రాణం పోస్తున్నారు. మరోవైపు వర్షాలు కురుస్తాయని దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులకు నిరాశే ఎదురవుతున్నది. ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆకాశం మేగావృతమై మబ్బులు కమ్ముకుంటున్నా సాయంత్రానికి వర్షాలు కురియడం లేదు. వేసవి ఎండలను తలపించేలా భానుడు భగభగ మండిపోతున్నాడు. రంగారెడ్డి జిల్లాలో ఈ వానకాలంలో సాధారణ వర్షాపాతంలో ఇరవై నుంచి ముప్పైశాతం కూడా వర్షాలు నమోదు కాలేదు. దీంతో జిల్లాలో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు ఏమి చేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ఈ ఏడాది వానలు కురియకపోవటంతో అన్న దాత తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. ప్రతిరోజూ మబ్బులు కమ్ముకుంటున్నా వానలు మాత్రం కురవడం లేదు. అప్పులుచేసి ఇప్పటికే పొలాలను దున్ని నార్లు పోసుకుని రైతన్న సిద్ధంగా ఉన్నా వర్షాలు తీవ్ర నిరాశను మిగిలుస్తున్నాయి. జిల్లాలో వరి, పత్తి, మొక్కజొన్న, కంది, జొన్నతోపాటు ఇతర కూరగాయల పంటల సాగులో రైతులు బిజీగా గడిపేవారు. కానీ, వర్షాలు సమయానికి రాకపోవడంతో పంటల సాగు విషయంలో వెనుకడుగేస్తున్నారు. దీంతో జిల్లాలో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయే అవకాశముందని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. వర్షాలు కురుస్తాయన్న ఆశతో రైతులు నారుమడులు పోసుకుని సిద్ధంగా ఉంచుకున్నారు. వానలు లేకపోవడంతో నారు పెరిగి ముదిరిపోతున్నది. ఇంకా ఆలస్యమైతే ఈ నారు ఎందుకు పనికి రాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మం డలాల్లో వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులకు ఈ ఏడాది వర్షాల ఆలస్యంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# రేవంత్‌ది అసమర్థ పాలన

420 అబద్ధాలతో గద్దెనెక్కారు: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. కాంగ్రెస్ బంగాళాఖాతంలోకే

కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి.. ప్రజల భావన ఇదే

మహేశ్వరంలో సర్‌పై అవగాహన సభ



**రంగారెడ్డి :** రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలొచ్చినా.. కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సర్‌పై అవగాహన, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మహేశ్వరంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా.. 'కాంగ్రెస్ పోవాలి...బీఆర్ఎస్ రావాలి'.. కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి' అన్న భావన ప్రజల్లో కనిపిస్తున్నదన్నారు. రాష్ట్రంలో వికాసం పోయి.. విధ్వంసం కొనసాగుతున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా అమలు చేసే దిక్కులేకుండా పోయిందన్నారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో విధ్వంస పాలన సాగుతున్నదన్నారు. కేసీఆర్‌కు ప్రజలు పాలన అప్పగిస్తే.. తెలంగాణను ఆయన దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టారని, రాష్ట్రం రాకెట్ వేగంతో దూసుకుపోయే సమయంలో పొరపాటున తెలంగాణ ద్రోహి రేవంత్‌ను ముఖ్యమంత్రిని చేశారన్నారు.

# డంపింగ్ యార్డు వద్దే.. వద్దు

**ఆదిబట్ల**

అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని బండరావిరాల గ్రామంలో ప్రతిపాది త ఎకోటౌన్ డంపింగ్‌యార్డు ఏర్పాటును వ్య తిరేకిస్తూ ఈ నెల 29న చేపట్టనున్న రంగారెడ్డి కలెక్టరేట్ ముట్టడికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శనివారం తెలంగాణభవన్‌లో అధికారికంగా ప్రకటించారు. బండరావిరాల సర్పంచ్ విజయ్‌కుమార్‌తోపాటు పార్టీ నాయకులు, గ్రామస్తులు తెలంగాణభవన్‌లో ప్రవీణ్‌కుమార్‌ను కలిసి ముట్టడికి మద్దతు కోరగా..బీఆర్ఎస్ మద్దతు ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. గతంలో క్రషర్లకు వ్యతిరేకంగా సుమా రు 400 రోజులపాటు పోరాడి విజయం సాధించిన బండరావిరాలవాసులు ఇప్పుడు డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా మరో ఉద్యమానికి సిద్ధమయ్యారన్నారు. జవహర్‌నగర్ తరహాలో హైదరాబాద్ నగరంలోని చెత్తను బండరావిరాలకు తరలించే ప్రయత్నం జరుగుతున్నదని ఆరోపించారు. బండరావిరాలతోపాటు చిన్నరావిరా ల, పిల్లాయిపల్లి, పెద్దగూడెం, జగత్‌పల్లి, దేశ్‌ముఖి, కవాడిపల్లి, బాచారం సహా దాదాపు 15 గ్రామాల ప్రజలు తీవ్ర కాలుష్య ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు ప్రతిపాదనను పూర్తిగా విరమించుకునే వరకు ప్రజలతో కలిసి ఉద్యమం కొనసాగిస్తామన్నారు. కాగా, కలెక్టరే ట్ ముట్టడికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ అబ్దుల్లాపూర్‌మెట్ మండలాధ్యక్షుడు కిషన్‌గౌడ్, బండరావిరాల సర్పంచ్ విజయకుమార్, సీనియర్ నాయకులు దానేశ్, దయాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ శంకర్ ముదిరాజ్, వార్డు సభ్యులు అనూష, భరత్‌యాదవ్, యువనాయకులు శివశంకర్, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టురట్టు



బొంగులూరు గేట్ ఓఆర్ఆర్ పై, శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్, ఆదిభట్ల పోలీసులు తనిఖీలు

అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు నిందితులు అరెస్ట్

నిందితుల వద్ద నుండి 110 కేజీల గంజాయి, 2 కార్లు,4 సెల్ ఫోన్లు స్వాధీనం

పరారీలో ఇద్దరు ప్రధాన నిందితులు

కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు

# రేపు బండరావిరాల డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి

**కలెక్టరేట్ ముట్టడికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ**

**తెలంగాణ భవన్ లో కలెక్టరేట్ ముట్టడి గోడపత్రిక ఆవిష్కరించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 27(ప్రజాజ్యోతి) ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై బాధిత గ్రామాల ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులను, అధికారులను కలసి తమ గోడు వెల్లబోసుకున్నారు, ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరిగితే తమ జీవితాలకు భవిష్యత్తు లేకుండా పోతుందని ఆ గ్రామాల ప్రజలు ఎందరికి విన్నవించుకున్న తమ గోడు అరణ్య రోదనగా మారిపోయింది. ఇక తాడోపేడో తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైందంటూ ఒక నిర్ణయానికి వచ్చి రేపు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడికి ముహూర్తం ఫిక్స్ చేశారు. వివరాల్లోకి వెళితే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బండరావిరాల గ్రామ పరిధిలో ప్రజల అనుమతి లేకుండా వారి ప్రాణాలతో చెలగాటమాడుతూ ఏర్పాటు చేయాలని చూస్తున్న ఏకో టౌన్ ప్రాజెక్టు (డంపింగ్ యార్డు) వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో శనివారం బండరావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానికులు కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ను తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రేపు చేపట్టబోయే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి మద్దతు కోరగా ఆయన ఈ ప్రజా పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ అధికారికంగా ప్రకటన విడుదల చేశారు.?గతంలో పదుల సంఖ్య లో క్రషర్ల దోపిడీకి వ్యతిరేకంగా దాదాపు 400 రోజుల పాటు సుదీర్ఘంగా, వీరోచితంగా ధర్నా చేసి విజయం సాధించిన బండరావిరాల గ్రామం, ఇప్పుడు మరోసారి డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా అంతకంటే పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమైందని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం, ముడుపులు తీసుకుని ప్రజల జీవితాలను ఫణంగా పెడుతున్నారని ఆయన ఆరోపించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరహాలోనే, ఇప్పుడు హైదరాబాద్ మహానగరంలోని చెత్తనంతటినీ ఇక్కడకు తరలించి ఈ ప్రాంతాన్ని కాలుష్య కాసారంగా మార్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు.?బండరావిరాల చుట్టుపక్కల ఉన్న చిన్నరావిరాల, పిల్లాయిపల్లి, పెద్దగూడెం, జగత్‌పల్లి, దేశ్‌ముఖి, కవాడిపల్లి, బాచారం తో పాటు దాదాపు 15 గ్రామాలు ఈ డంపింగ్ యార్డ్ వల్ల తీవ్రమైన కాలుష్య బారిన పడి, ప్రజలు, ముఖ్యంగా చిన్న పిల్లలు రోగాల పాలయ్యే ప్రమాదం ఉందని



ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే వారికి డంపింగ్ యార్డ్‌ను బహుమతిగా ఇస్తారా అని పాలను ప్రశ్నించారు. పార్టీ నాయకత్వ మార్గదర్శకత్వంలో ఈ 15 గ్రామాల ప్రజలను కాపాడుకుంటామని, ఈ డంపింగ్ యార్డ్ ఇక్కడి నుండి తరలిపోయే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ దోపిడీ విధానాలను ఎండగడుతూ ఈ నెల 29న జరిగే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని, ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను బలంగా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అబ్దుల్లా పూర్ మండల అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, బండరావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయకుమార్ ,సీనియర్ నాయకులు మొలుగు దానేశ్, కావాడి దయాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్ గారు, వార్డు సభ్యులు కందికంటి అనూష - ప్రవీణ్, కన్నె భరత్ యాదవ్ మరియు యువ నాయకులు ఏమ్ముల శివ శంకర్ మరియు కొత్త శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# లీజు గడిచిన షాపులను ఖాళీ చేయాలని ఆర్టీసీ అధికారుల హెచ్చరిక

**గతంలోనే షాపు నిర్వాహకులకు రెండుసార్లు నోటీసులు జారీ**

**ఆర్టీసీ అధికారుల ఆదేశాలను పట్టించుకోని నిర్వాహకులు**

**ఆర్టీసీ పై అధికారుల ఆదేశాలతో షాపులకు నోటీసులు అతికించి, సీజ్**

**9 షాపులను స్వాధీనం చేసుకున్న ఆర్టీసీ అధికారులు**

**నిబంధనల ప్రకారం షాపులు ఖాళీ చేయకుంటే చర్యలు తప్పవు**

**--రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి**

**రాజేంద్రనగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి)** ఆర్టీసీ దుకాణాల సముదాయాలలో లీజు గడువు గడిచిన షాపులు ఖాళీ చేయడం పోవడంతో శనివారం ఆర్టీసీ అధికారులు కొరడా జూలిపించారు. 9 షాపులకు నోటీసులు అతికించి సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఆర్టీసీ దుకాణ సముదాయాలు పేస్ 2 లో





ఉన్న 14 షాపులు ఉన్నాయి ఈ షాపులను 2005 సంవత్సరంలో ఆర్టీసీ టెండర్ల నిబంధనల ప్రకారం 20 సంవత్సరాల పాటు 2025 వరకు లీజుకు ఇచ్చింది. 2025లో వీరికి ఇచ్చిన లీజు గడు ముగియడంతో గతంలో అందరికీ ఇచ్చిన విధంగానే కోవిడ్ పిరియడ్లో 2025 నుండి 2026 వరకు ఒక సంవత్సరం పాటు పొడిగించడం జరిగిందన్నారు. సంవత్సరం పీరియడు కూడా గత నెలలో ముగియడంతో షాపులను ఖాళీ చేయాలని నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. షాపులను ఖాళీ చేయించి వాటికి పెయింట్ వేసి మరోసారి టెండర్లు పిలిచేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉండడంతో మరోసారి కూడా రెండుసార్లు నోటికి ఇచ్చిన పట్టించుకోక పోగ తమకే షాపులను కేటాయించాలని షాపుల నిర్వాహకులు చెప్పడంతో అది ఆర్టీసీ నిబంధనలకు విరుద్ధమని అలా ఇవ్వడం కుదరదని చెప్పడం జరిగిందన్నారు. మరోసారి టెండర్ వేస్తామని అందులో మీరు టెండర్ లో పాల్గొని దక్కించుకోవాలని తప్ప నిబంధనలకు విరుద్ధంగా షాపులను ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పడం జరిగింది అన్నారు. సమయం గడిచిన షాపులు ఖాళీ చేయకపోవడంతో శనివారం ఆర్టీసీ పై అధికారుల ఆదేశానుసారం పోలీస్ బందోబస్తుతో షాపులను ఖాళీ చేయడానికి రావడం జరిగిందని షాపులు తెరవకపోవడంతో షాపులకు నోటీసులు అంటించి 9 షాపులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఆర్టీసీ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు శేఖర్ రెడ్డి, దేవేందర్, ఫయాజ్, అలీ, సుధాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం

**పల్స్ పోలియోకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**జూన్ 28న ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి**

**రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి**



**రాజేంద్రనగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి)** జూన్ 28న ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో 2026 జూన్ 28 ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో రోగనిరోధక కార్యక్రమం కోసం జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి తెలిపారు. జిల్లాలో రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం మొత్తం 16,88 పోలియో బూత్‌లు (పట్టణ ప్రాంతంలో 493, గ్రామీణ ప్రాంతంలో 1,195) ఏర్పాటు చేయబడ్డాయి. కార్యక్రమం ద్వారా జిల్లాలో అంచనా ప్రకారం 4,20,911 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమం పర్యవేక్షణ కోసం 167 రూట్ సూపర్వైజర్ వాహనాలు, 50 మొబైల్ బృందాలు, 53 ట్రాన్సిట్ పాయింట్లు, 55 ప్రచార వాహనాలు, 12 జిల్లా స్థాయి పర్యవేక్షణ అధికారులు, 43 కోల్డ్ చైన్ కేంద్రాలు, 2,010 వ్యాక్సిన్ క్యారియర్లు మరియు అవసరమైన ఐస్ ప్యాక్‌లు సిద్ధంగా ఉంచారు. జిల్లాలో గుర్తించిన 481 హైరిస్క్ ప్రాంతాల్లో నివసిస్తున్న 6,213 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు ప్రత్యేక బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయడానికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో 6 మంది ప్రోగ్రామ్ అధికారులు, 5 మంది డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, 54 మంది వైద్యాధికారులు, 61 మంది స్టాఫ్ నర్సులు, 153 మంది సూపర్వైజర్లు, 474 మంది మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, 1,317 మంది ఆశా కార్యకర్తలు, 1,600 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు/ఆయాలు, 604 మంది నర్సింగ్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి మాట్లాడుతూ, జూన్ 28న ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా సమీపంలోని పోలియో బూత్‌లో పోలియో చుక్కలు వేయించాలని, ఇప్పటికే సాధారణ టీకాలు పొందిన పిల్లలకు కూడా ఈ చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయిద్దాం -- పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములమవుదాం అన్నారు.

# 10 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఆక్రమణ

. నోటరీ ప్లాట్ల పేరుతో అక్రమ విక్రయాల ఆరోపణలు
. భారీ పోలీసు బందోబస్తులో హైడ్రా చర్యలు
. కూల్చివేతల అనంతరం భూమికి కంచె ఏర్పాటు
. ప్రభుత్వ భూముల ఆక్రమణపై కఠిన హెచ్చరిక






**బోయిన్ పల్లి,జూన్ 27.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్మత్‌పేట్ సర్వే నంబర్--1 చత్రిగడ్డ ప్రాంతంలో ప్రభుత్వ పురావస్తు శాఖకు చెందిన భూమిపై నిర్మించిన అక్రమ కట్టడాలపై హైడ్రా అధికారులు శనివారం భారీ ఎత్తున కూల్చివేత చర్యలు చేపట్టారు. కొంతకాలంగా ఈ ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఫిర్యాదులు రావడంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య స్థానిక పోలీసుల సహకారంతో జేసీబీలను వినియోగించి అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు. సుమారు 10 ఎకరాలకు పైగా విస్తీర్ణం ఉన్న ఈ ప్రభుత్వ భూమిని అక్రమార్కులు కబ్జా చేసి, నోటరీ ప్లాట్ల పేరుతో విక్రయాలు జరిపినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రత కల్పించారు. అక్రమ నిర్మాణాల తొలగింపు పూర్తయిన అనంతరం భూమికి కంచె ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటామని హైడ్రా అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు, చెరువులు, ప్రజా ఆస్తులను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అలీ లాడ్జ్‌లో బీబీ కా ఆలంకు ధట్టి సమర్పణ



**హైదరాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** ఆసఫ్ జాహీ రాజవంశానికి చెందిన 9వ నిజాంగా గుర్తింపు పొందిన నవాబ్ రౌనక్ యార్ ఖాన్ మొహర్రం సందర్భంగా చారిత్రాత్మక అలీ లాడ్జ్‌లో బీబీ కా ఆలంకు సంప్రదాయ ధట్టి సమర్పించారు. అలీ లాడ్జ యజమాని నవాబ్ సయ్యద్ ఆబిద్ హుస్సేన్ ఆహ్వానంతో ఆశూరా ఊరేగింపులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రౌనక్ యార్ ఖాన్ అజాఖానా జహ్రాలో కూడా నజరానా సమర్పించారు. ఈ సందర్భంగా సిరాజ్-ఉన్-నిస్సా బేగం మాట్లాడుతూ ఆసఫ్ జాహీ రాజవంశ ప్రతినిధిగా రౌనక్ యార్ ఖాన్‌ను స్వాగతించడం ఆనందంగా ఉందన్నారు. రౌనక్ యార్ ఖాన్ హజ్రత్ ఇమామ్ హుస్సేన్(అ.స.), కర్బలా అమరవీరుల త్యాగాలకు నివాళులర్పించారు. మొహర్రం ఏర్పాట్లకు తెలంగాణ ప్రభుత్వం, మైనారిటీల శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎమ్మెల్యే జనాబ్ జుల్ఫేకర్ అలీలకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అల్కా మనోజ్, మీర్ ఫిరాసత్ అలీ, శ్రీ రామనమూర్తితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# గ్రామ దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

అయ్యప్ప స్వాముల సన్నిధానానికి రూమ్ నిర్మాణం
తీగాపూర్ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు



**కొత్తూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి)** గ్రామ దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తీగాపూర్ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో అయ్యప్ప సన్నిధాన అభివృద్ధిలో భాగంగా సర్పంచ్ బీరంగూడ జయప్రద జగన్మోహన్ రెడ్డి సహకారంతో అయ్యప్ప సన్నిధానం నిర్మాణ పనులను పూర్తి చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమాదేవి రమేష్,మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి,వార్డు సభ్యులు రాజు,శ్రీను, రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి,రాములు, శ్రీకాంత్,ఆంజనేయులు, అంజిరెడ్డి,జొల్లు బాలయ్య, యాదగిరి,శ్రీను,మహేందర్, సంతోష్,సంజీవ,సతీష్, కేశవులు,జనార్ధన్,పాటు గ్రామ పెద్దలు,నాయకులు,భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని,భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని గ్రామ నాయకులు తెలిపారు.

# యోగ కు సమయం కేటాయించాలి... పాపి రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** ఉరుకుల పరుగుల యాంత్రిక జీవితంలో యోగా కు కొంత సమయం కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. బస్తీలోని శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయం కమిటీ హాల్లో శనివారం నుంచి యోగ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఉదయం 5.30 నిమిషాల నుంచి 7.00 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ ఉంటుందని చంద్రారెడ్డి తెలిపారు. యోగ గురువు సుదేర్షన్, నరసింహులు, తాటి కిరణ్, తిరుపతి రెడ్డి, వనం అంజనేయులు, పి శంకర్ రెడ్డి, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్షణీయమైన గోల్డ్ లోన్ స్కీమ్స్ తో ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 27 (ప్రజాజ్యోతి)** అత్యవసర ఆర్థిక అవసరాలను సులభంగా తీర్చేందుకు విజయవాడ జాతీయ రహదారి చింతలకుంటలో శనివారం ఆశీర్వాద్ గోల్డ్ లోన్ ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి బ్రాంచ్ మేనేజర్ రుధావత్ బాబు నాయక్, అసిస్టెంట్ మేనేజర్ విజయలక్ష్మి లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రుధావత్ బాబు నాయక్ మాట్లాడుతూ ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ ఆకర్షణీయమైన గోల్డ్ లోన్ స్కీమ్స్ అందుబాటులోకి తీసుకువచ్చింది అన్నారు. తక్కువ వడ్డీ రేట్లు వేగవంతమైన రుణ మంజూరు, పారదర్శక సేవలతో వినియోగదారులకు నమ్మకమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం ఆన్లైన్ గోల్డ్ లోన్ సర్వీస్ కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఇంటి నుంచే దరఖాస్తు చేసుకునే సౌకర్యం వేగవంతమైన ప్రాసెసింగ్ సురక్షిత సేవలతో వినియోగదారుల సమయాన్ని ఆదా చేసే విధంగా ఈ సేవల ను రూపొందించడం జరిగిందన్నారు. బంగారంపై తక్షణ ఋణం అవసరమైన వారు ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ శాఖను సంప్రదించవచ్చునని లేదా ఆన్లైన్ సేవల ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని సంస్థ సూచించింది. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ తెలిపారు.



# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 190వ వారం అన్న ప్రసన్నం

హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కమార్

**శేరిలింగంపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు అభినందనీయం మని,సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా ప్రజలు అభిమానులు తెలిపారు.హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 190వ వారం అన్న ప్రసాదం హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ప్రజలకు వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం సంతోషంగా ఉందన్నారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చూసుకుంటున్నారని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు

**కొత్తూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి)** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ ఏడుకొండల స్వామిని కోరుకున్నానని వెల్లడించారు.



# చేవెళ్ల కీర్తి.. జర్మనీ దాకా..!

- జర్మనీ విద్య పర్యటనకు డా. కాంచనలత ఎంపిక
- డా. కాంచనలత ఎంపికపై కళాశాలలో ఆనందోత్సాహాలు

**చేవెళ్ల, జూన్ 27(ప్రజా జ్యోతి)**: చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయికి చేరింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. సిహెచ్. కాంచనలతకు అరుదైన అవకాశం దక్కింది. జర్మనీ దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల సందర్శనకు వెళ్లనున్న ప్రతిష్ఠాత్మక విద్యా ప్రతినిధి బృందంలో ఆమె సభ్యురాలిగా ఎంపికయ్యారు.



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక విద్యా పర్యటనకు డా. కాంచనలత ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని సిబ్బంది పేర్కొన్నారు. జూన్ 28 నుంచి జూలై 6 వరకు కొనసాగనున్న ఈ పర్యటనలో భాగంగా జర్మనీలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, ఆవిష్కరణ కేంద్రాలను ఆమె సందర్శించనున్నారు. అక్కడి విద్యా విధానాలు, పరిశోధన పద్ధతులు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, అంతర్జాతీయ సహకార అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు మాట్లాడుతూ.. "డా. కాంచనలత ఎంపిక ఆమె విద్యా నాయకత్వానికి, కళాశాల అభివృద్ధికి చేస్తున్న కృషికి లభించిన గుర్తింపు. జర్మనీ పర్యటన ద్వారా పొందే అనుభవాలు కళాశాల పురోగతికి, విద్యార్థుల భవిష్యత్ అవకాశాల విస్తరణకు ఎంతో ఉపయోగపడతాయి అని తెలిపారు. అధ్యాపకులు మాట్లాడుతూ.. డా. కాంచనలత నాయకత్వంలో కళాశాల విద్యా, సాంస్కృతిక, పరిశోధనా కార్యక్రమాల్లో విశేష పురోగతి సాధిస్తోందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అమలవుతున్న ఉత్తమ విధానాలను తెలుసుకుని కళాశాలలో మరిన్ని వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. బోధనేతర సిబ్బంది, విద్యార్థులు కూడా ప్రిన్సిపాల్ ఎంపికపై ఆనందం వ్యక్తం చేశారు. ఆమె జర్మనీ పర్యటన విజయవంతం కావాలని, ఈ అవకాశం ద్వారా కళాశాలకు, తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. డా. కాంచనలత జర్మనీ పర్యటన చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్రలో ఓ ప్రత్యేక ఘట్టంగా నిలవనుంది.

# వసంత నగర్ డివిజన్ లో నూతన ఫోనిక్స్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభం

యువత మాదక ద్రవ్యాలను వదిలి వ్యాయామంపై దృష్టి పెట్టాలి

రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్ లో నూతన ఫోనిక్స్ ఫిట్నెస్ జిమ్ ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనిల్ కుమార్ యాదవ్ (ఎంపీ రాజ్యసభ) హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలను వదిలి శరీర పౌష్టికానికి వ్యాయామం చేయాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, జిమ్ నిర్వాహకులు పృధ్వి, సుబ్రహ్మణ్యం, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కుకట్ పల్లి క్రిస్టియన్ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ మేకల మైఖేల్, ఏఎంసి డైరెక్టర్ ఫణీంద్ర కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కలికోట శంకర్, మహిళా సీనియర్ నాయకులు వనజ, స్వాతి రెడ్డి, కోమలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్క ఓటరు బిఎల్వో లకు ఓటర్ వివరాలు అందజేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

ఎన్యుమరేషన్ ఫామ్స్ అందజేసిన ఎల్లారం శేఖర్ రెడ్డి

**కొత్తూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్క ఓటరు బిఎల్వో లకు ఓటర్ వివరాలు అందజేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు.ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో భాగంగా శనివారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్,చింతగట్టు తాండ,కొడిచెర్ల,కొడిచెర్ల తాండ,ఇముల నర్వ,ఎస్ బి పల్లి లోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఎన్యుమరేషన్ ఫామ్స్ ను అందజేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ఎన్యుమరేషన్ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు సైతం భాగస్వాములయ్యేలా అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫామ్ అందజేయాలని బిఎల్ఓ లను కోరారు.ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫామ్ లో మ్యాపింగ్ అయినట్లు అయితే అన్ని వివరాలు సరిచూసుకొని సంతకం చేసి ఫోటోను అంటించి బిఎల్ఓలకు అందజేయాలన్నారు.మ్యాపింగ్ కాని వారు కూడా 2002 ఓటరు జాబితాలో పేరు చూసుకొని ఎనిమినేషన్ ఫామ్ పూర్తిగా నింపి అందజేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్,సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్ గుప్తా,కొర్ర రవి,బాబు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బీరప్ప గడ్డ లో 36 లక్షల రూపాయల తో సిసి రోడ్డు నిర్మాణం

మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

**ఉప్పల్,జూన్27,(ప్రజాజ్యోతి):** శనివారం చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బీరప్ప గడ్డ డివిజన్లోని బస్తీ దావఖాన పక్కను గల్లీలో ఎలగోని ప్రకాష్ గౌడ్ గల్లీ లో 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను బస్తీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ బీరప్ప గడ్డ లో సుమారు 80 % పనులు పూర్తి అయ్యాయని మిగతా 20 శాతం పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో దశలవారీగా పూర్తి చేస్తామని, సిసి రోడ్డు నిర్మాణ సమయంలో ఎక్కడైనా మంచినీళ్ల పైపులైను కానీ సీవరేజ్ పైప్ లైన్ కానీ బాగా పాడైపోయి ఉన్న పైప్లైన్లను ఎమ్మెల్యే సహకారంతో యుద్ధప్రాతిపదికన అధికారులతో మాట్లాడి వీలైతే మరమ్మతులు లేకపోతే కొత్త పైపులు ఏర్పాటు కూడా చేస్తున్నామని అన్నారు, అదేవిధంగా కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ సమయంలో అన్ని నియమాలు పాటించాలని అధికారులు కూడా సిసి రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు నూతన సిసి రోడ్డు అందుబాటులోకి తేవాలని అన్నారు. కార్యక్రమంలో ఏదుల్ల కొండల్ రెడ్డి, పండ్ల కిషన్ గౌడ్ , కోకొండ జగన్,వంజరి నర్సింగరావు,ఎల్లగొని ప్రకాష్ గౌడ్,ఎలేందర్, వంజరి బాలాజీ, కోలూరి శ్యామ్ , బంటి గౌడ్, తిరుపతి యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ,వెంకటరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వరమ్మ, మొదలగువారు పాల్గొన్నారు.



# ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశీల్యారాణి

**ఉప్పల్,జూన్27,(ప్రజా జ్యోతి)** ఆదివారం ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమంలో నవజాత శిశువుల నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయబడతాయి పిల్లలకు సాధారణ టీకాల కార్యక్రమం (రొటీన్ ఇమ్యూనిసషన్ ) ద్వారా అన్ని టీకాలు పూర్తిగా వేసినప్పటికీ, పల్స్ పోలియో కార్యక్రమంలో ఇచ్చే అదనపు పోలియో చుక్కలు కూడా తప్పనిసరిగా వేయించాలి.పోలియో చుక్కలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీ హెచ్ సి ), బస్తీ దవాఖానాలు (బీడీకే ), మెట్రో స్టేషన్లు, బస్ స్టాండ్లు ఇతర ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాల్లో అందుబాటు లో ఉంటాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రానికి తీసుకువెళ్లి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి డాక్టర్ సౌశీల్య రాణి తెలియజేశారు



# హైదర్ నగర్ డివిజన్ లో త్రాగునీటి సమస్యపై మాజీ కార్పొరేటర్ పర్యటన

సమస్యను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని జలమండలి అధికారులకు సూచించిన నార్నె శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి)** : శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్, సాయి ప్రశాంత్ నగర్, కృష్ణవేణి నగర్ కాలనీలలో గత కొంతకాలంగా వేధిస్తున్న త్రాగునీటి కొరత, సరఫరా సమస్యల పరిష్కారం కోసం శనివారం క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. హైదర్‌నగర్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జలమండలిసి అధికారులతో కలిసి ఆయన ఆయా కాలనీల్లో పర్యటించి సమస్యను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రకాష్ విలియమ్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు నరేందర్, రాజేష్‌లతో కలిసి నార్నె శ్రీనివాసరావు కాలనీల అంతటా పర్యటించి, స్థానిక ప్రజల నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు తక్కువ ప్రెషర్‌తో రావడం, కొన్ని ప్రాంతాల్లో అసలు సరఫరా కాకపోవడం వంటి సమస్యలను కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీల్లోని ప్రతి ఇంటికీ సరిపడా త్రాగునీరు అందాలనే లక్ష్యంతో అధికారులను క్షేత్రస్థాయికి పిలిపించడం జరిగిందన్నారు. ఎక్కడైతే పైప్‌లైన్ సమస్యలు లేదా వాల్వ్ సమస్యలు ఉన్నాయో వాటిని తక్షణమే గుర్తించి యుద్ధప్రతిపాదికన పనులు చేపట్టాలని అధికారులను కోరారు. వేసవి/ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జలమండలి మేనేజర్ ప్రకాష్ విలియమ్స్ స్పందిస్తూ సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించామని, సాంకేతిక లోపాలను సరిచేసి శ్రీరామ్ నగర్, సాయి ప్రశాంత్ నగర్, కృష్ణవేణి నగర్ కాలనీలలో త్రాగునీటి సరఫరాను త్వరలోనే పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. నీటి కొరత రాకుండా నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, స్థానిక మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులకు తమ సమస్యలను వివరించారు.



# ఓటర్ నమోదు ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలి

నియోజవర్గంలో నివసిస్తున్న ప్రతి ఒక్క వ్యక్తి ఓటు నమోదు కావాలి

టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లో సర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్) ప్రక్రియ విస్తృతంగా కొనసాగుతోంది. శనివారం నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ నమోదు కార్యక్రమాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సర్కిల్ ఉప కమిషనర్ ఆంజనేయులు స్వయంగా పర్యవేక్షించారు. బాలాజీ నగర్ లో బిఎల్వోలు బిఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ పత్రాలను ఓటర్ కు అందజేశారు. ఒక్కో ఓటర్ పేరుతో ప్రింట్ అయిన రెండు పత్రాలలో ఓటర్ వివరాలను నమోదు చేసిన అధికారులు ఓ పత్రాన్ని ఓటర్ కు ఇవ్వగా మరో పత్రాన్ని తీసుకువచ్చి ఆ వివరాలను కంప్యూటర్లో అప్లోడ్ చేయనున్నారు. ఇక్కడ జరుగుతున్న ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ, ఓటరు వివరాల నమోదును డిసి స్వయంగా పరిశీలించారు. పార్టీపరంగా సర్ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్ పార్టీ నేతలకు సలహాలు సూచనలు చేశారు. నియోజవర్గంలో నివసిస్తున్న ప్రతి ఒక్క వ్యక్తి ఓటు నమోదు కావాలని, అదే సమయంలో స్థానికంగా కొంతకాలంగా లేని వారిని గుర్తించి వారి ఓట్లను తొలగించాలని ఎట్టి పరిస్థితుల్లో దొంగ ఓట్లు నమోదు చేయరాదని అధికారులకు సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని నిర్లక్ష్యంగా వహించిన నాయకులపై పార్టీపరంగా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఈ సందర్భంగా డిసి ఆంజనేయులు మాట్లాడుతూ ఓటర్ నమోదు వివరాలు అత్యంత ఖచ్చితత్వంతో కూడి ఉంటాయని ఎవరి ఓటయినా లేకపోయినా కొత్తగా ఓటరు గా నమోదు కావాలన్నా అధికారులను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్-219, బిఎల్- మౌనిక, బి ఎల్ ఏ- శ్రీకాంత్ ముదిరాజ్, బూతు-220 బి ఎల్ ఓ- లక్ష్మీ, బి ఎల్ ఏ- ఎండీ.జంగీర్, బాలాజీనగర్ డివిజన్, వివేకనగర్ కాలనీ, పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజపుత్, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, సునీల్ కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి, రంగమోహన్, సుధా, తదితరులు పాల్గొన్నారు.



# బిషప్ గా అభిషేకించబడిన గోన పిలిఫ్

హోలిస్పిరిట్ థియోలాజికల్ యూనివర్సిటీ బృందం వారిచే

రెవ గోన అనిల్ కు థియోలాజికల్ మాస్టర్ డిగ్రీ ప్రదానం చేశారు,




**ఉప్పల్,జూన్27,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ స్వరూప్ నగర్ , హోరేబ్ మినిస్ట్రీస్ లో శనివారం జరిగిన క్రైస్తవ బిషప్ పట్టాభిషేక ప్రార్థన మహోత్సవంలో ఉప్పల్ చెందిన రెవ, డా గోన పిలిఫ్, పలువురు క్రైస్తవ ప్రముఖుల సమక్షంలో బిషప్ గా అబిషేకింబడినారు.
ఈ కార్యక్రమంలో బిషప్ జాషువా బైబిల్ వాక్యం, బిషప్ ధనరాజ్ కోట అబిషేక ప్రార్థన, బిషప్ భాస్కర్ రెడ్డి బిషప్ వస్త్రధారణ, బిషప్ సంజయ్ కిరీటీ దారణ, బిషప్ ఆనంద్ పట్టా సర్టిఫికెట్ బహాకరణ, బిషప్ వీరాజీ ఇశ్రాయేల్ మెమొంటో ప్రదానం చేశారు.
పలువురు క్రైస్తవ నాయకులు, కార్పొరేటర్ రజిత పరమేశ్వర రెడ్డి హాజరయి ఫిలిప్ క్రైస్తవ సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా బిషప్ పట్టాభిషేకం జరగడాన్ని అభినందనలు తెలిపారు

# ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టురట్టు

**బొంగులూరు గేట్ ఓఆర్ఆర్ పై, శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్, ఆదిభట్ల పోలీసులు తనిఖీలు**

**అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు నిందితులు అరెస్ట్**

**నిందితుల వద్ద నుండి 110 కేజీల గంజాయి, 2 కార్లు,4 సెల్ ఫోన్లు స్వాధీనం**

**పరారీలో ఇద్దరు ప్రధాన నిందితులు**

**కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు**






**రాజేంద్రనగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి)** ఒడిస్సా నుండి అక్రమంగా గంజాయిని మహారాష్ట్రకు తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఆదిభట్ల పోలీసులు గుట్టు రట్టు చేశారు. పోరాడితే తనిఖీలు నిర్వహించి రెండు కార్లతో పాటు నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 110 కిలోల గంజాయి, నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న ఇద్దరు ప్రధాన నిందితుల కొరకు గాలింపు చర్యలు చేపట్టారు.

శనివారం శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన నిందితుడు ప్రణవ్ సింగ్ మహారాష్ట్ర చెందిన వాడు ఇతను ఒడిస్సాలోని బెర్హంపూర్ లో నుండి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు సరఫరా చేసి అక్రమ లాభాలు గడుస్తున్నారు ఈ వ్యాపారాన్ని విస్తరింపజేయాలని ఉద్దేశంతో ప్రమోషన్ తన అనుచరులైన మహారాష్ట్ర పూణే కు చెందిన ప్రశాంత్ గణేష్ ఫసల్కర్, రాజేష్, హనుమంత్ లొంధే, సహజీ గోరక్ చంగన్ లతో చేతులు కలిపాడు సుమారు 10 నుండి 12 రోజుల క్రితం నలుగురు (వీఎ 12 ఎూ 6776) టాటా హరియార్ కారులో ఒడిస్సా రాష్ట్రంలోని బెర్హం కొరకు ప్రయాణించి అక్కడ ఒక లాడ్జిలో బస చేశారు. తమ పరిచయాల ద్వారా వారు ప్రధాన గంజాయి సరఫరాదారుడైన ఒడిస్సా కు చెందిన ప్రభిత ప్రధానులు కలిశారు. అతను వీరికి గంజాయి సరఫరా చేశాడు ఒడిస్సా వాసి అయిన శ్రీహరి లీమా అని డ్రైవర్తోపాటు (రాణ 14 = 5608) మారుతి ఎర్టిగా కారును కూడా ఏర్పాటు చేశాడు. వీరంతా 25వ తేదీన తెల్లవారుజామున మారుతి ఎర్టిగా లో గంజాయి తరలిస్తూ ఒడిస్సాలోని బెర్హంపూర్ నుండి మహారాష్ట్రలోని మురళి కంచన్ వైపు పలాస, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, సూర్యాపేట, చౌటుప్పల్ మీదుగా తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. పోలీసుల నుండి తప్పించుకోవడానికి ప్రశాంత్ గణేష్ ఫసల్కార్ పోలీస్ చెక్పోస్ట్ నుండి ఇతరులను అప్రమత్తం చేయడానికి పైలెట్ వాహనంగా వ్యవహరిస్తూ టాటా హరియార్ను, ఎర్టిగా కారుకు సుమారు 5 కిలోమీటర్ల ముందు నడుపుతూ వెళ్లేవాడు. అంతేకాకుండా టోల్ ప్లాజా వద్ద పట్టు పడకుండా తప్పించుకోవడానికి వారు టోల్ గేట్లు దాటేటప్పుడు మారుతి ఎర్టిగా కార్ (రాణ 14 = 5608) నంబర్ కు బదులుగా దాని స్థానంలో నకిలీ మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నెంబర్ (వీఎ 12 రూ 2412) నంబర్ను అమర్చుతారు. పక్కా సమాచారంతో శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదిభట్ల పోలీసులు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగులూరు గేట్ సమీపంలో రెండు వాహనాలను తనిఖీ నిర్వహించి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారిని విచారించడంతో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వీరు ఒడిస్సాలో కిలో గంజాయి నాలుగు వేల కొనుగోలు చేసి మహారాష్ట్రలో కిలో 20వేల నుండి 30 వేల వరకు అమ్ముతున్నట్లు విచారణలో వెల్లడించారు.నలుగురు నిందితులు మహారాష్ట్ర పూణేకు చెందిన ప్రశాంత్ గణేష్ ఫసల్కార్, రాజేష్ హనుమంతు లోంతే, సహజీ గోరక్ చంగన్, ఒడిశాకు చెందిన శ్రీహరి లేమా ను అరెస్టు చేసి వారి వద్ద నుండి 110 కిలోల గంజాయి, రెండు కార్లు, నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మహారాష్ట్ర చెందిన ప్రణవ్ సింగ్, ఒడిస్సా కు చెందిన ప్రమిత ప్రధాన్ ఇద్దరు ప్రధాన నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు తెలిపారు.ఈ కేసులో చురుకైన పాత్ర పోషించిన టాస్క్ ఫోర్స్ పోలీసులను, ఆదిభట్ల పోలీసులను శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ అభినందించారు.

# నగరవ్యాప్తంగా ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రత్యేక డ్రైవ్

**శేరిలింగంపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి):** పాదచారులకు సురక్షితమైన ,ఆక్రమణల రహిత ఫుట్‌పాత్‌లను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ల పర్యవేక్షణలో,టౌన్ ప్లానింగ్ విభాగం పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని నగరవ్యాప్తంగా ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది.ఈ డ్రైవ్‌లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన ఆహార స్టాళ్లు,వీధి వ్యాపారులు, తాత్కాలిక నిర్మాణాలు,ఇతర అనధికార ఆక్రమణలను తొలగించి పాదచారుల రాకపోకలకు ఆటంకాలను తొలగించారు. శేరిలింగంపల్లి జోన్ నార్సింగి సర్కిల్ -- గండిపేట్ ఎక్స్ రోడ్ నుండి సాయిబాబా దేవాలయం వరకు పటాన్‌చెరు సర్కిల్ పటాన్‌చెరు మెయిన్ రోడ్ అమీన్‌పూర్ సర్కిల్ బీహెచ్‌ఈఎల్ సర్కిల్ నుండి ఆర్‌సీ పురం నాగులమ్మ ఆలయం వరకు మియాపూర్ సర్కిల్ మంజీరా పైప్‌లైన్ రోడ్ శేరిలింగంపల్లి సర్కిల్ టెలికాం నగర్ రోడ్ పురోగతి5 రహదారి విభాగాలు 10.8 కి.మీ.197 ఆక్రమణలు తొలగింపు.కూకట్‌పల్లి జోన్....మాధాపూర్ సర్కిల్ హుడా టెక్నో ఎన్‌క్లేవ్ రోడ్ఆల్విన్ కాలనీ సర్కిల్ మిత్రా హిల్స్ రోడ్కూ కట్‌పల్లి సర్కిల్ కేపీహెచ్‌బీ రోడ్ నెం.1పురోగతి.3 రహదారి విభాగాలు ı 3.16 కి.మీ.105 ఆక్రమణలు తొలగింపు పాదచారుల భద్రత, సౌకర్యవంతమైన రాకపోకలు,ప్రజా స్థలాలను ఆక్రమణల నుంచి విముక్తం చేయడం లక్ష్యంగా ఈ ప్రత్యేక




డ్రైవ్‌ను నగరంలోని ఇతర గుర్తించిన ప్రాంతాల్లో కూడా దశలవారీగా కొనసాగించాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫుట్‌పాత్‌లపై పునరావృతమయ్యే ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగించాలని సూచించారు.

# బొల్లి వ్యాధిపై అపోహాలు వీడాలి

**డాక్టర్ అశోక్ బాబు**

**ప్రపంచ విటిలిగో దినోత్సవం సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలో కార్యక్రమాలు**

**చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):** బొల్లి వ్యాధి అంటువ్యాధి కాదని.. ఈ వ్యాధిపై సమాజంలో ఉన్న అపోహలను తొలగించి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు డాక్టర్ అశోక్ బాబు పేర్కొన్నారు. ప్రపంచ విటిలిగో దినోత్సవం సందర్భంగా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాల జనరల్ ఆస్పత్రిలో డెర్మటాలజీ, వెనీరియాలజీ d లెప్రసీ విభాగం హెడ్ డా. వి అశోక్ బాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడికల్ కాలేజ్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామకృష్ణ రెడ్డి, అకాడమిక్ హెడ్ డా. గౌరీ, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. రంజిత్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా బొల్లి వ్యాధిపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. పోస్టర్ ప్రదర్శనలు, రంగవల్లి పోటీలు, అవగాహన ర్యాలీ, సందేశాత్మక నాటిక, క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులు చైతన్యం కల్పించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.




రోగులకు ప్రత్యేక వైద్య శిబిరం బొల్లి వ్యాధితో బాధపడుతున్న రోగుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. వ్యాధి లక్షణాలు, చికిత్స విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. బొల్లి వ్యాధి సోకిన వారిపై వివక్ష చూపకుండా, వారికి ఆత్మవిశ్వాసం కల్పించాలని సూచించారు. సరైన సమయంలో వైద్యులను సంప్రదిస్తే మెరుగైన చికిత్స పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కీర్తన, డివిఎల్ విభాగం పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, ఇంటర్న్‌లు, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆనాథ బాలికలకు సేవ్ ది గర్ల్ చైల్డ్ చేయూత

**హైదరాబాద్:సికింద్రాబాద్** ఆనాధ బాలికల ఆశా కిరణ్ చిల్డ్రన్స్ హోమ్‌లో చదువుకుంటున్న బాలికలకు సేవ్ ది గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ సంస్థ సభ్యురాలు శరణ్య అందజేశారు. వారు మాట్లాడుతూ సేవ్ ది గర్ల్ చైల్డ్ సంస్థ చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పనిచేస్తుందని, ఆడపిల్లలకు అండగా ఉండడమే సంస్థ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఆడపిల్లలకు మంచి చదువు ఇవ్వాలనే ఆలోచనతో ఈ హోంలో ఉంటున్న బాలికలకు తమ సంస్థ నుంచి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఆడపిల్లలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హోం నిర్వాహకురాలు అనిత సంస్థ సభ్యులు వంశీకృష్ణ, నాగేంద్ర, నరేష్, సాయికిరణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ పరిశీలన

**– ఈఆర్ ఓ నారాయణ్ అమిత్ ఐఏఎస్ శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం**

**శేరిలింగంపల్లి,జూన్ 27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి వార్డు పరిధిలోని పోలింగ్ స్టేషన్ 96లో జరుగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను సందర్శించి, క్షేత్రస్థాయి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఫారాల పంపిణీ సజావుగా జరిగేలా,సకాలంలో పూర్తయ్యేలా అధికారులు,ఓటర్లతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నాను. సమన్వయం,ఖచ్చితత్వం,సామర్థ్యం పాటించాలని సంబంధిత బృందాలను ఆదేశించడం జరిగింది.ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని,ప్రతి ఫారం కచ్చితంగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించడమైనది.ఎన్యుమరేషన్ ప్రక్రియ పారదర్శకంగా,ఇబ్బందులు లేకుండా కొనసాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో వారంతపు సంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి,జూన్ 27 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అరుణ శ్రీనివాస్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.గణపతి గీతం , బ్రహ్మాంజలి, జతిస్వరం, శివాష్టకం,కోలాటం, పలుకు తేనెల తల్లి,హనుమాన్ చాలీసా,వందన, జయ జనార్ధన,కస్తూరి తిలకం,గరుడ గమన, తిల్లాన అంశాలను కళాకారులూ సరయు, సంహిత,నిధిమా,గాజ్ఞనా, జోషిత, కైవల్య, వైష్ణవి, అశ్వి, రుచిక, విభా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.ఉదయం సుచేత ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు పెయింటింగ్ ఎక్సహిబిషన్ నిర్వహించారు.దాదాపుగా వందమంది విద్యార్థులు వాలా పెయింటింగ్స్ ప్రదర్శన,అమ్మకం నిర్వహించారు.పాల్గొన్న అందరికి ప్రశంస పత్రాలతొ సత్కరించారు.

## హిమాయత్‌నగర్ 60 గజాల బాధితులకు టీడీపీ అండ

**ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తా: బక్కని నరసింహులు**

**పేదల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని భరోసా**



**మొయినాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి)** హిమాయత్‌నగర్ గ్రామంలోని 60 గజాల ఇంటి స్థలాల బాధితులకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు శనివారం సంఘీభావం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా తమకు కేటాయించిన ఇంటి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు న్యాయం కోసం పోరాడుతున్న బాధితుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలను ఇప్పుడు వెనక్కి తీసుకోవడం సమంజసం కాదన్నారు. పేదలకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. బాధితులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం చట్టబద్ధంగా పోరాటాన్ని కొనసాగించాలని సూచించారు. పేదల సంక్షేమం కోసం గతంలో ఎన్నో మహానుభావులు భూములను త్యాగం చేశారని, అలాంటి భూములు నేడు ఎవరి చేతుల్లోకి వెళ్లాయో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల ఇంటి కల నెరవేరే వరకు తమ పోరాటం ఆగదని, ప్రభుత్వం బాధితుల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. హిమాయత్‌నగర్ 60 గజాల బాధితులకు న్యాయం జరిగే వరకు అన్ని స్థాయిల్లో పోరాటం కొనసాగిస్తామని బక్కని నరసింహులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, హిమాయత్‌నగర్ గ్రామస్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో వారంతపు సంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి,జూన్ 27 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అరుణ శ్రీనివాస్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.గణపతి గీతం , బ్రహ్మాంజలి, జతిస్వరం, శివాష్టకం,కోలాటం, పలుకు తేనెల తల్లి,హనుమాన్ చాలీసా,వందన, జయ జనార్ధన,కస్తూరి తిలకం,గరుడ గమన, తిల్లాన అంశాలను కళాకారులూ సరయు, సంహిత,నిధిమా,గాజ్ఞనా, జోషిత, కైవల్య, వైష్ణవి, అశ్వి, రుచిక, విభా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.ఉదయం సుచేత ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు పెయింటింగ్ ఎక్సహిబిషన్ నిర్వహించారు.దాదాపుగా వందమంది విద్యార్థులు వాలా పెయింటింగ్స్ ప్రదర్శన,అమ్మకం నిర్వహించారు.పాల్గొన్న అందరికి ప్రశంస పత్రాలతొ సత్కరించారు.

# కౌశల్ మహోత్సవ్ వరంగల్ 2026 లో వేయి మందికి పైగా ఉద్యోగ అవకాశాలు



**శేరిలింగంపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి):** కేంద్ర నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామికవేత్తల అభివృద్ధి మంత్రిత్వ శాఖ,తెలంగాణ ప్రభుత్వం మరియు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో నిర్వహించిన కౌశల్ మహోత్సవ్ వరంగల్ 2026 లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 1,000 మందికి పైగా యువ ఉద్యోగార్థులు ఉద్యోగ ఆఫర్లు పొందారు.ఈ ఒక్కరోజు కార్యక్రమం నైపుణ్యాలు కలిగిన యువతను పరిశ్రమలతో అనుసంధానిస్తూ, ప్రత్యక్ష ఇంటర్వ్యూలు, నియామకాలు, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు, వృత్తి మార్గదర్శకతకు సమర్థవంతమైన వేదికగా నిలిచింది.వరంగల్‌తో పాటు సమీప జిల్లాల యువత నుంచి ఈ మహోత్సవానికి విశేష స్పందన లభించింది. 4,500 మందికి పైగా అభ్యర్థులు నమోదు చేసుకోగా, 2,200 మందికి పైగా అభ్యర్థులు ప్రత్యక్ష నియామక ప్రక్రియలో పాల్గొన్నారు. 90కు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొని వివిధ రంగాల్లో వేలాది ఉద్యోగ అవకాశాలను అందించాయి. ప్రత్యక్ష నియామక ప్రక్రియలో ఎంపిక కాకపోయిన అభ్యర్థుల దరఖాస్తులను కూడా పాల్గొన్న సంస్థలు తమ నియామక ప్రక్రియలో భాగంగా పరిశీలిస్తాయి. అర్హత కలిగిన అభ్యర్థులను తదుపరి ఎంపిక దశల కోసం ఆయా సంస్థలు నేరుగా సంప్రదిస్తాయి.మహోత్సవం సందర్భంగా తయారీ,ఆటోమొబైల్,లాజిస్టిక్స్,వస్త్ర పరిశ్రమ, రిటైల్,ఆరోగ్య సేవలు,ఐటీ--ఐటీఈఎస్, టెలికాం,పర్యాటకం ఎ ఆతిథ్య రంగం, బ్యాంకింగ్ ఆర్థిక సేవలు బీమా వంటి విభిన్న రంగాల్లో సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసి ఉద్యోగ ఆఫర్లు జారీ చేశాయి.పాఠశాల విద్య పూర్తి చేసినవారు,ఐటీఐ,డిప్లొమా,డిగ్రీ పూర్తిచేసినవారు, నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణులు తదితర విభిన్న విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఇందులో పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లను ఏరి వేసేందుకే సర్ ప్రక్రియ ప్రారంభం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరులో పిట్టల బాలరాజ్ కు ఎమ్యూనరేషన్ పత్రాలను అందించిన ఎమ్మెల్యే

ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచన



**కొత్తూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి)** బోగస్ ఓట్లను ఏరి వేసేందుకే సర్ ప్రక్రియను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. శనివారం కొత్తూరు మున్సిపాలిటీలో పిట్టల బాలరాజ్ కు ఎమ్యూనరేషన్ ఫారాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..అర్హులైన ఓటర్లందరికి ఒకే చోట ఓటు ఉండే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని వివరించారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందాలంటే ప్రజాస్వామ్య దేశంలో ఒకే చోట ఒకే ఓటు ఉండాలని నినాదంతోనే ఈ సర్ ప్రక్రియను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. కుల మతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా సర్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బిఎల్ఓలు,బిఎల్ఏలు బూతుల వారిగా పకడ్బందీగా విధులు నిర్వహిస్తూ అర్హుడైన ప్రతి ఒక్కరి ఓటును జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్ గౌడ్,సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవేందర్ ముదిరాజ్, కమ్మరి జనార్ధన్ చారి,మాజీ సర్పంచ్ జగన్,కాంగ్రెస్ నాయకులు కర్రోళ్ల సురేందర్, చిలకమర్రి నరసింహ,వన్నాడ శివశంకర్ గౌడ్,భరత్ గౌడ్ పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,గోవిందు నాయక్,బాబు గౌడ్,పెంటయ్య యాదవ్,శివ, చింత సాయి తేజేశ్వర్,అంజి నాయక్,కొండారెడ్డి సుమన్, నరసింహ గౌడ్,హస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



కుత్బుల్లాపూర్ జూన్ 27(ప్రజా జ్యోతి ) గాజులరామారం సర్కిల్ పరిధిలోని రోడ మేస్త్రి డివిజన్ లో డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలకు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దాంట్లో భాగంగానే ఈ రోజు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందని మహిళలకు ఉచిత బస్సు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు మరియు ఇతర అనేక కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది అని స్థానిక డ్వాక్రా సంఘాల మహిళలలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూప్ సంఘాల మహిళలు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జాకీర్ బలరాం, సిహెచ్ బుచ్చిరెడ్డి, పద్మ, సలీం, రజాక్, దుర్గేష్, కల్పన, నరసింహ, ఆబేద్, లక్ష్మి, సుజాత, లావణ్య,తదితరులు పాల్గొన్నారు...

# యాలాల మండలంలోని ప్రైవేట్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

మండల విద్యాధికారి ఎంఈఓ మహిపాల్ రెడ్డి





**యాలాల , (జూన్ 27:) ప్రజా జ్యోతి** మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) మహిపాల్ రెడ్డి శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీవశిష్ట మరియు ట్రినిటీ ప్రైవేట్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఎడ్యుకేషనల్ సొసైటీ వివరాలు,గుర్తింపు (రికగ్నిషన్) నంబర్లు,తరగతివారీ ఫీజుల వివరాలు, బస్సు రవాణా సౌకర్యం,పాఠశాలలోని భౌతిక వసతులు, మరుగుదొడ్లు,తాగునీటి సౌకర్యం,క్రీడా మైదానం,నోట్‌బుక్స్,టెక్స్ట్‌బుక్స్ తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు.అలాగే పాఠశాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని పూర్తి వివరాలతో బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని,తల్లిదండ్రుల కమిటీకి పూర్తి వివరాలు అందించాలని సూచించారు.యూ-డైస్ (ఖణ×ూజు) పోర్టల్‌లో విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని సంబంధిత కరస్పాండెంట్లు,ప్రిన్సిపాళ్లను ఆదేశించారు.తనిఖీలలో భాగంగా ఎంఈఓ మహిపాల్ రెడ్డి తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతి,అభ్యాస స్థాయిని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

# ప్రజాస్వామ్య విలువలు కాపాడుదాం




యువత, ప్రజలు పొలిటికల్ పార్టీల ట్రాప్ లో పడొద్దన్న ఉపాధ్యాయ మీజ మల్క కొమరయ్య రాష్ట్రంలో ా×= ప్రక్రియపై శనివారం హైదరాబాద్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ దీజీూా లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పార్టీ పెద్దలతో కలిసి ప్రెస్మీట్ లో పాల్గొన్న ఉపాధ్యాయ మీజ మల్క కొమరయ్య కామెంట్స్ రాష్ట్రంలో కొనసాగుతున్న ా×= ప్రక్రియపై కాంగ్రెస్, దీ=ూ, వీ×వీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయి కావాలనే ప్రజల్లో లేనిపోని భయాలు, అనుమానలు సృష్టిస్తున్నారు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతి పదేళ్లకోసారి ా×= ప్రక్రియ సర్వసాధారణంగా జరుగుతూనే ఉంటుంది అయితే బెంగాల్ లో, బీహార్ లో ా×= ప్రక్రియ ద్వారానే గెలిచామనడంలో ఏమాత్రం వాస్తవం లేదు కేవలం రాజకీయ లబ్ది కిషమే దీ=ూ కాంగ్రెస్ లు ప్రజలను రెచ్చగొడుతున్నారు బోగస్ ఓట్ల ఏరివేత వద్దంటారా..? మీ పార్టీ కి దొంగ ఓట్లు పోతాయంజ్ భయపడుతున్నారా..? వీ×వీ మెప్పు కోసమే దీ=ూ, కాంగ్రెస్ తహతాహ లాడుతున్నాయి హైదరాబాద్ లో చాలామంది ఇల్లీగల్ గా ఉంటున్నారు అలాంటి వల్ల బండారం ఈ దెబ్బతో తేలిపోతుంది ఎవరికి ఆందోళన వద్దు ా×= పై ప్రజలు ఎవ్వరు భాపాడాల్సిన అవసరం లేదు - మీరు స్వచ్ఛందంగా ా×= ప్రక్రియలో పాల్గొనండి, ఓటరు నమోదు చేసుకోండి, ఇబ్బదులుంటే పరీక్షరించుకోండి ా×= లో పాల్గొంటే సంక్షేమ పథకాలు అందవని కొన్ని రాజకీయ పార్టీ లు చేస్తున్న తప్పుడు ప్రచారలు నమ్మొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఫలాలు అందేలా చూస్తాం ఈ విషయంలో మీకు దీజీూ అండగా ఉంటుంది యువకులు ఈ అపోహలు, అనుమానాలు నమ్మకుండా తప్పనిసరిగా ఈ ా×= ప్రక్రియ్యాలి పాల్గొనాలి కాంగ్రెస్ కుట్రలు సాగవు ా×= ప్రక్రియలో పాల్గొంటున్న అధికారులను బెదిరిస్తే సాహించేది లేదు ా×= ప్రక్రియ్యాలి పాల్గొంటున్నారు వారితో చీరలు పంపించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ కుట్రలపై జుజ కి ఫిర్యాదు చేసాం ఇలాంటి కుట్రలు అప్పేలా చట్టపరమైన చెర్యాలీ తీసుకోవాలని ఎన్నికల కమీషనర్ కి ఫిర్యాదు చేసాం - మీజ కొమరయ్య

# శంషాబాద్ విమానాశ్రయం ప్రాంతంలో చిరుత పులి సంచార కలకలం

జీఎంఆర్ చిన్మయ స్కూల్ సమీపంలో చిరుతపులి అడుగులు కనిపించినట్లు ప్రచారం

భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు

ఎలాంటి పులిసంచార ఆడవాళ్లు లేవు

పుకార్లను ఎవరు నమ్మొద్దు

అటవీశాఖ,జూ అధికారులు

**రాజేంద్రనగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ విమానాశ్రయ లోని జీఎంఆర్ చిన్మయ స్కూల్ ప్రాంతంలో చిరుత పులి జాడ కనిపించిందని స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.




శంషాబాద్ విమానాశ్రయం నర్సరీ ప్రాంతంలో చిరుత పులి అడుగులు గుర్తులు కనిపించినట్లు సమాచారం రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళన అటవీశాఖ అధికారులు, జూ అధికారులు రంగంలోకి దిగి ప్రత్యేక బృందాలతో ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే అక్కడ ఎక్కడ చిరుత పులి సంచాలు ఇచ్చినట్లు ఎలాంటి ఆనవాళ్లు ఆధారాలు లభించలేదని అధికారులు తెలిపారు. ఏర్పాటు పరిసర ప్రాంతాల్లో చిరుత పులి తిరుగుతుంది అన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి పుకాలని నమ్మొద్దని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**ఉప్పల్,జూన్27,(ప్రజా జ్యోతి)** మినీ శిల్పారామం లో వారాంతపు సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం యశ్వంత్ దీక్షిత్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. శ్రీ గణపతిమ్ సేవింపరారే, వినాయక కౌతం, జతిస్వరం, బ్రహ్మాంజలి, జనుత శబ్దం, స్వాగతమ్ కృష్ణ, రామాయణ శబ్దం, గరుడ గమన, హనుమాన్ చాలీసా, తిల్లాన, తరంగం, అష్టలక్ష్మీస్తోత్రం అంశాలను కళాకారులూ శ్రీనిక, అనయశ్రీ, రిషిత, హాన్విక, నిషిక, హాసవిత, ఆరాధ్య, మనోజ్ఞ ,సమీక్షా, మనస్విని,అమూల్య, యశస్వి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# శిల్పారామంలో వారంతపు సంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి,జూన్ 27 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అరుణ శ్రీనివాస్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.గణపతి గీతం , బ్రహ్మాంజలి, జతిస్వరం, శివాష్టకం,కోలాటం, పలుకు తేనెల తల్లి,హనుమాన్ చాలీసా,వందన, జయ జనార్ధన,కస్తూరి తిలకం,గరుడ గమన, తిల్లాన అంశాలను కళాకారులూ సరయు, సంహిత,నిధిమా,గాజ్జనా, జోషిత, కైవల్య, వైష్ణవి, అశ్వి, రుచిక, విభా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.ఉదయం సుచేత ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు పెయింటింగ్ ఎక్సిబిషన్ నిర్వహించారు.దాదాపుగా వందమంది విద్యార్థులు వాలా పెయింటింగ్స్ ప్రదర్శన,అమ్మకం నిర్వహించారు.పాల్గొన్న అందరికి ప్రశంస పత్రాలతొ సత్కరించారు.



# తెలంగాణ ఉద్యమానికి అంకితభావంతో సేవలందించిన గొట్టిముక్కల పద్మారావుకు కల్వకుంట్ల కవిత నివాళి

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి...ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడిన తెలంగాణ రక్షణ సేన అధినేత్రి

**కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఉద్యమంలో విశిష్ట పాత్ర పోషించిన ఉద్యమ నాయకుడు, ప్రముఖ సినీ నిర్మాత, సీనియర్ రాజకీయ నాయకుడు దివంగత గొట్టిముక్కల పద్మారావు మరణం పట్ల తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె దివంగత పద్మారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ఓదార్పునిచ్చారు. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులతో కలిసి గొట్టిముక్కల పద్మారావు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపడంలో, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. రాజకీయ రంగంతో పాటు సినీ రంగంలోనూ ఆయన తనదైన ముద్ర వేసి ప్రజల గౌరవాన్ని పొందారని అన్నారు. అంకితభావం, నిబద్ధత, ప్రజల పట్ల సేవా దృక్పథంతో సాగిన ఆయన జీవితం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని కవిత పేర్కొన్నారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి, రాజకీయ రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్ జూన్ 27 ప్రజా జ్యోతి** ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జె.జె.నగర్, రామ్‌నగర్, జానకీనగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఇంటింటి ఓటరు నమోదు దరఖాస్తు ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో పర్యటించిన ఆయన, బూత్ స్థాయి అధికారులు చేపడుతున్న ఫారాల పంపిణీ ప్రక్రియను నిశితంగా పరిశీలించి, ప్రతి అర్హుడికి ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగాలని, ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం ప్రజలతో మాట్లాడిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాలకు సంబంధించిన వివరాలను తెలుసుకుని, అవసరమైన పత్రాలతో ఫారాలను పూర్తిగా నింపి నిర్ణీత గడువులోగా సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.



ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలకమని పేర్కొన్న ఆయన, ప్రతి అర్హ పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తన రాజ్యాంగబద్ధమైన హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఉట్నూర్ నుంచి బెంగళూరు వరకు

**పల్లె యువతకు ప్రపంచస్థాయి భవిష్యత్తు**

**అత్యాధునిక శిక్షణతోనే ఎంఎన్సీలలో ఉద్యోగాలు**

**సీఎం రేవంత్ మానసపుత్రిక ఏటీసీలకు మహత్తర స్పందన**






**శేరిలింగంపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) రాష్ట్ర యువత జీవితాలను మార్చేస్తున్నాయి.నైపుణ్యాలే భవిష్యత్తుకు పునాదనే యోచనతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయి.ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ప్రభుత్వ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) సాధించిన విజయం యావత్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది.గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు చెందిన యువతకు ప్రపంచ స్థాయి సాంకేతిక నైపుణ్యాలు అందించి, ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఉట్నూర్ ఏటీసీ ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది.ఈ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థుల్లో ఏకంగా 99 మంది ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించడం విశేషం.తెలంగాణలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు సరైన దిశలో సాగుతున్నాయనడానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి, పరిమిత వనరులతో చదువుకున్న విద్యార్థులు నేడు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించడం వెనుక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అందించిన ఆధునిక శిక్షణ, పరిశ్రమలకు అనుగుణంగా రూపొందించిన కోర్సులు,నిపుణుల మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషించాయి.ప్రతిభకు అవకాశం కల్పిస్తే పల్లె యువత కూడా ప్రపంచ స్థాయిలో సత్తా చాటగలరని ఉట్నూర్ విద్యార్థులు మరోసారి నిరూపించారు.గిరిజన ప్రాంత బిడ్డలకు మల్టీ నేషనల్ కంపెనీల్లో జాబులు పక్కా గ్రామీణ ప్రాంతమైన ఉట్నూర్ ఏటీసీలో శిక్షణ పొందిన విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన మల్టీ నేషనల్ కంపెనీలు నేరుగా ఎంపిక చేశాయి. ష్నైడర్ ఎలక్ట్రిక్ 47 మందికి, టాటా మోటార్స్ (పుణె) 36 మందికి ఉద్యోగాలు ఇచ్చింది. అలాగే బెంగళూరులోని ఫాక్స్‌కాన్ ఆపిల్ ఐఫోన్ డివిజన్ 14 మంది యువతులను ఎంపిక చేసింది. మంచి వేతన ప్యాకేజీలతో ఉద్యోగాలు రావడంతో వారి కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించాయి. పల్లె నుంచి బెంగళూరు వరకు యువత ప్రయాణం సాధ్యమవుతుందనే నమ్మకాన్ని ఈ విజయగాథ కల్పించింది.పల్లె యువతకు ప్రపంచస్థాయి భవిష్యత్తు ఏటీసీల్లో కోర్సులను అభ్యసించి ఉద్యోగం సాధించిన,ఈ విజయం కేవలం ఉద్యోగాలకే పరిమితం కాదు.పల్లె లేదా గిరిజన ప్రాంతంలో జన్మించడం భవిష్యత్తుకు అడ్డంకి కాదని,సరైన అవకాశాలు, నాణ్యమైన శిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ప్రపంచ స్థాయి కంపెనీల్లో కూడా ఉద్యోగాలు సాధించవచ్చని ఉట్నూర్ విద్యార్థులు నిరూపించారు.ప్రతిభకు ప్రాంతం అడ్డుకాదని, నైపుణ్యమే అసలు అర్హత అని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

**సీఎం మానసపుత్రికకు అద్భుత స్పందన**

తెలంగాణను దేశంలోనే స్కిల్ క్యాపిటల్ గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యానికి ఉట్నూర్ ఏటీసీ తొలి విజయగాథగా నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వేలాది మంది యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. చదువుకు నైపుణ్యం జోడిస్తే ఉద్యోగం సులభమవుతుందనే సందేశాన్ని ఈ కార్యక్రమం బలంగా చాటుతోంది. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాలకు పరిశ్రమల నుంచి కూడా మంచి స్పందన వస్తోంది. తెలంగాణను ఉపాధి, పరిశ్రమలు, నైపుణ్యాల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్--2047' విజన్ కింద భారీ ఉద్యోగ కల్పన కార్యక్రమాలు చేపడుతోంది. పరిశ్రమలు, ఉద్యోగ సంస్థలు, శిక్షణ కేంద్రాలు, అప్రెంటిస్‌షిప్ సంస్థలు, ప్రభుత్వ శాఖలు, ఉద్యోగార్థులను ఒకే వేదికపైకి తీసుకొచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రక్రియ ఓ చరిత్ర ఆత్మకం

**నాటి,నేటి ప్రభుత్వానికీ ప్రజలు తేడా గమనించాలి**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రక్రియ పూర్తి చేసిన ర్యాండమైజేషన్**

**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**





**తాండూరు జూన్ 27 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహణ కోసం కంప్యూటర్ ర్యాండమైజేషన్ విధానంతో డ్రా నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు పట్టణానికి చెందిన అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయనున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మొత్తం 8,333 దరఖాస్తులు రాగా, అందులో 581 ఇళ్లను అర్హత కల్గిన కుటుంబాలను ఎంపిక చేయడంలో పూర్తిగా పారదర్శకత, న్యాయంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజా సేవ కోసం కాకుండా కొందరికి ఆదాయ మార్గాలుగా మారాయని విమర్శించారు.గతంలో వార్డు సభ్యుల నుంచి కౌన్సిలర్లు, ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయి నాయకుల వరకు కోటాలు, వాటాల పేరుతో అవినీతికి అవకాశం కల్పించబడిందన్నారు. ప్రజల అవసరాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన పరిస్థితులు గతంలో కనిపించాయన్నారు. సంక్షేమ పథకాల లక్ష్యం ప్రజలకు మేలు చేయడం కాకుండా, వాటి ద్వారా లాభం పొందడం అనే ఆలోచనకు ప్రాధాన్యం ఇచ్చారనే విమర్శలు చేశారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమాన్ని కొందరికి కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు.తాండూరు నియోజకవర్గ గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికే 3వేల 500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, వాటి నిర్మాణం కూడ వేగంగా కొనసాగుతోందన్నారు. ఇళ్లు పొందిన లబ్ధిదారులు "ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా మాకు ఇల్లు వచ్చిందనే సంతోషం ప్రజల్లో నుంచి రావాలన్న ఆశయంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ప్రజల కష్టాలు తెలిసిన నాయకత్వం అధికారంలో ఉన్నప్పుడే నిజమైన ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో ప్రజలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. నిజమైన అర్హులకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇళ్లు అందించాలన్నదే ఈ విధానం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. దళిత బంధు" వంటి పథకాలను కూడా గతంలో కమిషన్లకు అమ్ముకున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు.అందరి అభిప్రాయం ఒక్కటే -- నిజమైన అర్హులకు ఎలాంటి అవినీతి లేకుండా ఇళ్లు అందించాలని అదే లక్ష్యంతోనే ఈ ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేయడం జరిగిందన్నారు.ఇకపై పారదర్శకత, నిజాయితీ, అవినీతి రహిత పాలనతో ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ఒక ఆదర్శంగా నిలుస్తుందని నాకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకట చారి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు,హౌసింగ్ పిడి దశరథ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, అధికారులు, సానిక కౌన్సిలర్లు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుంది



**హైదరాబాద్ :** ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు.ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం.పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు.ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.

# తొండుపల్లిలో ప్రభుత్వ భూములు కబ్జాపై కలెక్టర్ కు ఫిర్యాదు

**తొండుపల్లిలో ఇందిరమ్మ కాలనీలో 24 ప్లాట్లు కబ్జా**

**తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు పోవడంతో రెచ్చిపోయిన అక్రమార్కులు**

**యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు, చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**





**రాజేంద్రనగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండుపల్లి గ్రామంలో యదేచ్ఛగా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో నేరుగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి కలెక్టర్ కార్యాలయంలో తొండుపల్లి గ్రామానికి చెందిన స్థానికులు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా తొండుపల్లి స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్నా 24 ప్లాట్లు కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని కలెక్టర్ నారాయణ రెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గతంలో 2025 నవంబర్లో అప్పటి తహసిల్దార్ రవీందర్ దత్ ఘటన స్థలాన్ని పరిశీలించి అక్రమ నిర్మాణాలను నిలిపివేసి త్వరలో వాటిని తొలగిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారన్నారు. అయితే అనంతరం ఆయన బదిలీ కావడంతో అదే అవకాశంగా భావించిన దళారులు మళ్లీ అక్రమ నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విషయంపై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ అమరలింగం గౌడ్ కు గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడంతో అక్రమ నిర్మాణాలు ఇదేచ్ఛగా కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమించినట్లయితే తప్పకుండా విచారణ జరిపి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్మగంటి అంజయ్య గౌడ్, బాతుకు మహేష్ యాదవ్, జయసింహ, సుధాకర్ గౌడ్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హెలెన్ కెల్లర్ సేవలు చిరస్మరణీయం

**వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కాసాల యాదయ్య**

**దివ్యాంగుల హక్కుల పోరాట యోధురాలికి ఘన నివాళి**



**చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):** బధిరుల ఆశాజ్యోతి, దివ్యాంగుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయురాలు హెలెన్ కెల్లర్ 146వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసాల యాదయ్య హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చూపు, వినికిడి లోపాలను అధిగమించి ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిన హెలెన్ కెల్లర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. దివ్యాంగుల హక్కుల సాధన, వారి గౌరవప్రదమైన జీవనం కోసం ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు మరిన్ని చర్యలు చేపట్టాలని, సమాజంలో వారికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. హెలెన్ కెల్లర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక శంకర్‌పల్లి మండల అధ్యక్షులు బీర్ల కుమార్, చేవెళ్ల మండల అధ్యక్షులు బోడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఫిజియోథెరపీ సేవలు అందించాలి

- మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి
- యువాన్ష్ ఫిజియోథెరపీ రిహాబిలిటేషన్ క్లినిక్ ప్రారంభం






**చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):** ప్రజలకు నాణ్యమైన ఫిజియోథెరపీ సేవలు అందించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో యువాన్ష్ ఫిజియోథెరపీ -రిహాబిలిటేషన్ క్లినిక్ సెంటర్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఆధునిక పరికరాలతో నిపుణులైన ఫిజియోథెరపిస్టుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే ఫిజియోథెరపీ చికిత్స తీసుకుంటే అనేక సందర్భాల్లో శస్త్రచికిత్స అవసరాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, సీఐ భూపాల్ శ్రీధర్, డాక్టర్ రాణిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు శైలజా ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, కృష్ణానాయక్, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, మండల యూత్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించింది ఓటుతోనే భవిష్యత్తు మారుతుందిశీ



**కుత్బుల్లాపూర్ జూన్ 27(ప్రజా జ్యోతి )** రోడా మేస్త్రి డివిజన్ మగ్దుమ్ నగర్ లో భారత ఎన్నికల సంగం ఓటరు సర్వే ఎస్ ఐ ఆర్ ను బి ఎల్ ఓ బి ఎల్ ఏ తో నిర్వహిస్తున్న సందర్భంగా ఎస్ ఐ ఆర్ లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భారతఎన్నికల సంఘం మన రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం జరుగుతుందని అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ప్రతి భారత పౌరునికి ఓటు హక్కు కల్పించి ఓటు ద్వారా దృఢమైన రాజ్యాన్ని పరిపాలించుకోవాలని భారత ప్రజాస్వామ్యం కాపాడుకోవాలని భారత పౌరునికి ఓటు హక్కుకల్పించినారు యువత రాజకీయాల్లో రావాలని దేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 18 సంవత్సరాలకే యువతుకు ఓటు హక్కు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ దే అన్నారు ప్రజాస్వామ్యంలో ఓటు అనేది బుల్లెట్ కన్నా బలమైనదని సమాజ మార్పు అభివృద్ధి ఓటు తో నే జరుగుతుందని ప్రతి ఒక్కరి పేరు లిస్టులో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు పి ఎల్ ఓ లు బి ఎల్ ఏ లు తో పాటు రాజకీయ పార్టీలు ఒక్క ఓటు కూడా అర్హులను తొలగించకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య స్వయంగా ఓటర్ నమోదు పారని బి ఎల్ ఎ కు అందించారు బిజెపి ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓట్లను తొలగించడానికి చోరీ చేయడానికి ప్రయత్నిస్తుందని యువత కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓటర్ జాబితాను సరిచేసుకోవాలని కోరారు

# కృష్ణానగర్‌లో రూ.20 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం





**అల్వాల్ జూన్ 27 ప్రజా జ్యోతి** స్థానిక ప్రజల దీర్ఘకాలిక విజ్ఞప్తులకు స్పందిస్తూ, మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో కృష్ణానగర్‌లో దెబ్బతిన్న అంతర్గత ప్రధాన రహదారికి రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శ్రీకారం చుట్టారు. పాత కాలనీలలో ఒకటైన కృష్ణానగర్‌లోని ఈ ప్రధాన అంతర్గత రహదారి కాలక్రమేణా పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానికుల ఎన్నో ఏళ్ల డిమాండ్ మేరకు రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అలాగే స్నేహా కాలనీ నుంచి శివనగర్ లింక్ రోడ్డును అనుసంధానించే సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ ప్రాంతాలు పాత కాలనీలైనా ప్రస్తుతం పూర్తిగా అభివృద్ధి చెంది అధిక జనాభాతో నివాస ప్రాంతాలుగా మారాయి. మెరుగైన రవాణా సౌకర్యం, సురక్షిత ప్రయాణం, ప్రజలకు సులభమైన అనుసంధానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం సాయి సూర్య కాలనీ ఫేజ్--2లో సుమారు 550 చదరపు గజాల ప్రభుత్వ స్థలానికి రూ.21 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ స్థలాన్ని గతంలో అధికారులు పరిరక్షించగా, ప్రస్తుతం చేపడుతున్న ప్రహరీ గోడ నిర్మాణం ద్వారా భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా ఆస్తిని శాశ్వతంగా రక్షించవచ్చని పేర్కొన్నారు. ఈ పనులు ప్రారంభం కావడంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాంబశివరావు, శ్రీనివాస్ రావు, ఎస్. ఎల్. రాజ్, సురేష్, మధుసూదన్ రెడ్డి, నారాయణరావు, అబ్దుల్ ఖయ్యూం, అనిత, ఇంద్ర, అరుణ, లక్ష్మణ్, రమేష్, వెంకట్, పవన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, లడ్డూ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, దేవా ఘౌస్, డి. స్వామి, చింటూ, బాలయ్య, ముత్యాలు, వెంకటేష్ గౌడ్, సురేందర్, బిక్షపతి, వెంకటేష్, హనుమంతు, లక్ష్మీబాయి, మీరాబాయి, శ్రీనివాస్ గౌడ్, సంపత్ యాదవ్, రాజ్ కుమార్, మహేష్, యాదగిరి తదితరులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, మాచబొల్లారం రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.

# కంప్యూటర్ రాండమైజేషన్ సహాయంతో లబ్ధిదారుల ఎంపిక

**581మందికి డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కేటాయింపు చేశాం**

**మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే అర్హులకే కేటాయింపు**

**జిల్లా ఆదనపు కలెక్టర్లు వెంకట్ చారి ఉమా శంకర్ ప్రసాద్**

**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**





**తాండూరు జూన్ 27 ప్రజా జ్యోతి :-** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న (2-బిహేచ్ కె ) డబుల్ బెడ్ రూమ్ ఎంపిక ప్రక్రియ కంప్యూటర్ రాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా జరిగిందని జిల్లా ఆదరణపు కలెక్టర్లు వెంకట్ చారి, ఉమా శంకర్ ప్రసాద్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వెల్లడించారు.శనివారం రోజు వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ (2-బి హెచ్ కె) ఇళ్ల కేటాయింపు ప్రక్రియను తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, హౌసింగ్, రెవె న్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి .పి గౌతం ఆదేశానుసారం జిల్లా అదనపు కలెక్టర్ల సమక్షంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మార్గదర్శకంలో ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా కొనసాగిందని చెప్పారు. ఎంపిక ప్రక్రియ సమయంలో దరఖాస్తుదారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పోలీసుల పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న మొత్తం 8 జవశ్రీు 333 మంది అర్హులైన దరఖాస్తుదారులను కంప్యూటర్ రాండమైజేషన్ (లాటరీ) పద్ధతి ద్వారా 581 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎటువంటి మానవ ప్రమేయం లేని ఆధునిక కంప్యూటరైజ్డ్ రాండమైజేషన్ సిస్టమ్ ను జిల్లా ఇంచార్జి మంత్రి డి. శ్రీధర్ బాబు అమోదంతో అమలు చేయడమైనదని చెప్పారు.జిల్లా ఉన్నతాధికారులు, ప్రత్యేక పరిశీలకుల ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహణ ఎంపిక ప్రక్రియ జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సమాన అవకాశం కల్పించేందుకు ఈ కంప్యూటర్ డ్రా విధానాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని అర్హులైన దరఖాస్తుదారులు 8 వేల 333 మంది దరఖాస్తుదారుల సమక్షంలో సాంకేతిక నిపుణుల నేతృత్వంలో సాఫ్ట్వేర్ ద్వారా పూర్తి పారదర్శకంగా 581 మందిని ఎంపిక చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తిగా వీడియో రికార్డింగ్ చేశామన్నారు.ఎంపికైన 581 మంది దరఖాస్తుదారులకు పూర్తి వివరాలతో కూడిన జాబితాను తాండూరు మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచబడుతుందని చెప్పారు. మరోమారు క్షేత్రస్థాయి పరిశీలన ప్రత్యేక అధికారులచే విచారణ జరుపుతామని చెప్పారు.

ప్రత్యేక అధికారి విచారణ సమయంలో అనర్హులుగా తేలిన దారఖాస్తు దారులా స్థానంలో మరోసారి కంప్యూటరైజ్డ్ రాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసిన ప్రత్యేక అధికారులు ద్వారా సంబంధిత వార్డులో విచారణ జరుగుతుందన్నారు.

ఈ ఎంపిక ప్రక్రియా వార్డుకు కేటయించిన ఇండ్ల భర్తీ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు కొనసాగుతుందన్నారు.అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన తాండూరు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అధికారులకు జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజా బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు, కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి,పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు మున్సిపల్ శాఖ అధికారులు ఉన్నారు.

# పోలియో చిన్నారుల భవిష్యత్తుకు అవరోధం కావొద్దు

**పిహెచ్సి మండల వైద్యాధికారి రాజ్యలక్ష్మి**

**నేడు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి**

**5,240 మందికి చుక్కలు వేయనున్న వైద్య బృందం**




**యాచారం, జూన్ 27 (ప్రజాజ్యోతి):** పోలియో వ్యాధి చిన్నారుల భవిష్యత్తుకు అవరోధం కాకుండా ఉండేలా శాశ్వత రక్షణ ఇచ్చేలా చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని పిహెచ్సి మండల వైద్యాధికారి రాజ్యలక్ష్మి చెప్పారు. మండలంలోని ఐదేళ్ల లోపు చిన్నారులకు నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. నేడు పోలియో బూతులు అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల్లో, మరుసటి రెండు రోజులు ఇంటింటా తిరిగి చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. 44 పోలియో బూతుల్లో, 5 రూట్లలో, ఒక మొబైల్ టీం ద్వారా 5,240 మంది చిన్నారులకు వైద్య బృందం చుక్కలు వేయనున్నారని చెప్పారు. అందుబాటులో లేని వారి కోసం యాచారం బస్టాండ్ లో ట్రాన్సిస్ట్ పాయింట్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కోళ్ల ఫారాలలోనూ, కంకర మిషన్ల వద్ద, ఇటుక బట్టీలలోనూ, ఫామ్ హౌస్ ల వద్ద మొబైల్ టీంల ద్వారా, ప్రయాణంలో ఉన్న వారందరికీ ట్రాన్సిస్ట్ పాయింట్ వద్ద చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. ఏ చిన్నారి తప్పిపోకుండా ఉండేలా తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

# జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం



**తలకొండపల్లి జూన్27 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన చరణ్ చారిని శనివారం నాయకులతో కలిసి తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ...ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే గ్రామీణ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది లెక్చరర్లని కొనియాడారు.జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదివిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కారణం లెక్చరర్లేనని పేర్కొన్నారు.జూనియర్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా చరణ్ చారి బాధ్యతలు స్వీకరించడం పట్ల వారు శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు వచ్చే సంవత్సరం 100% రిజల్ట్ పొంది ఉన్నత స్థాయికి ఎదిగే దిశగా ప్రిన్సిపాల్ కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ దోమ మోహన్ రెడ్డి,కళాశాల లెక్చరర్ షణ్ముఖ్ రెడ్డి,వార్డు సభ్యులు పోతుగంటి జంగయ్య,తిరుమని రవి గౌడ్,నాయిని లక్ష్మకాంత్ గౌడ్,నాయకులు కటికెల లింగం యాదవ్,రాజు రెడ్డి,దుగ్గాపురం రవి, తదితరులు పాల్గొన్నారు.

# మహానీయుల చరిత్ర,త్యాగాలు ప్రతీ ఒక్కరికి ఆదర్శనీయం

**కదలిరాండి మహనీయుల ఆశయ సాధనకై**

**జూలై 02న ఛలో కల్వకుర్తి**

**అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర వ్యవస్థాపక అధ్యక్షుడు జి. సూధకర్**



**తలకొండపల్లి జూన్27 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని మైసిగండిలో ఇటీవల ప్రారంభించిన మహనీయుల జ్ఞాన చైతన్య బస్సు యాత్ర శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్,మెదక్ పల్లి,జంగారెడ్డి పల్లి గ్రామాలకు చేరుకుంది.గ్రామాలలో వారు పర్యటిస్తూ మహనీయుల త్యాగాలు,వారి జీవిత చరిత్రలను ప్రజలకు వివరించారు.అనంతరం సమావేశంలో ప్రజలను ఉద్దేశించి జి.సుధాకర్ మాట్లాడుతూ..దేశంలో అనగారిన వర్గాల అభివృద్ధి కోసం, సమాజంలో మార్పుకోసం కృషి చేసిన మహానీయులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు.మహానీయుల జీవిత చరిత్ర, రాజ్యాంగ పరిరక్షణ ఆవశ్యకత, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ బస్సు యాత్ర చేపట్టినట్లు వివరించారు.మహానీయుల జీవితగాధలు ప్రతీ ఒక్కరు తెలుసుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. నాగర్కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గంలోని 46 మండలాలు,వెయ్యి గ్రామాల్లో యాత్ర కొనసాగుతుందన్నారు.జూలై 02 కల్వకుర్తిలో జరిగే బారి బహిరంగ సభకు వేలాదిమంది అంబేద్కర్ అభిమానులు,మేధావులు,నాయకులు యువకులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,పెద్దలు,నాయకులు,యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై కలెక్టర్ సమీక్ష

**– త్వరితగతిన చర్యలకు ఆదేశాలు**

**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 27 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆధ్వర్యంలో శనివారం (27-06-2026) జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశం నిర్వహించబడింది. జిల్లాలో నమోదవుతున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించి, కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, బాధితులకు న్యాయం ఆలస్యం కాకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో అట్రాసిటీ కేసుల పురోగతిపై చర్చించడంతో పాటు బాధితులకు తక్షణ సహాయం అందించే చర్యలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇన్‌చార్జి ఎస్పీ , పరిగి, తాండూర్, వికారాబాద్ డీఎస్పీలు పాల్గొన్నారు. అలాగే డీవీఎంసీ కమిటీ సభ్యులు పెండ్యాల అనంతయ్య, గోవింద నాయక్, సి. జగదీష్, కే. దస్తప్ప, సుందర్ సోలమన్ రాజ్ పాల్గొన్నారు. జిల్లా అధికారులలో డీఎస్సీడీవో జయపాల్ రెడ్డి, టిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసెస్, డీఎంహెచ్‌వో సుధాకర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ఫారాల పంపిణీలో ప్రజల భాగస్వామ్యం కీలకం: కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్

**పరిగి, జూన్ 27 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)లో భాగంగా శనివారం 8వ వార్డులో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 8వ వార్డు కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ తోపాటు పరిగి మున్సిపల్ కమిషనర్ మల్లేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను విజయవంతం చేయడానికి ప్రతి అర్హులైన పౌరుడు సహకరించాలని కోరారు. తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని ఎస్ఐఆర్ ఫారాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, బీఎల్ఓ సమ్రీన్, బీఎల్ఏ అమీర్ ఖాన్, కాశిఫ్, రవి, కాలనీ వాసులు వడ్డె అంజి, ముజాకీర్, యూసుఫ్, అమేన్ శివాజీ, సైదుల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పరిగి వెంకటేశ శతకం " పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్

**పరిగి, జూన్ 27 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి వారి నివాసంలో తెలుగు పండిట్ కవి గొల్ల కృష్ణయ్య యాదవ్ రచించిన "పరిగి వెంకటేశ శతకం" పుస్తకాన్ని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయితను అభినందించి, ఆధ్యాత్మిక సాహిత్యం సమాజంలో విలువలు, సంస్కృతిని భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.



# మతాలకు అతీతంగా పీర్ల పండుగ వేడుకలు

**–గుంతబాస్పల్లి లో ముగిసిన పీర్ల పండుగ ఉత్సవాలు**



**తాండూరు జూన్ 27 ప్రజా జ్యోతి :–** తాండూరు మండలం గుంతబాస్పల్లి గ్రామంలో కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజు మండలంలోని గుంత బాసుపల్లిలో గ్రామ పెద్దలు గౌస్ పటేల్, అజ్గర్ పటేల్, న్యామత్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ ఈడిగి సరిత అమృతయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో జరుపుకునే అన్ని పండుగలను కుల మతాలకు అతీతంగా జరుపుకున్నట్లే పీర్ల పండుగ ఉత్సవాలు కూడా ఎంతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరిగిందని చెప్పారు. గ్రామస్తులు మహిళలు చిన్నారుల కేరింతల మధ్య పీర్ల పండుగ ఉత్సవాలు ముగిశాయని చెప్పారు.

# బూత్ స్థాయి అధికారులకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ

**రంగారెడ్డి జూన్ 27(ప్రజా జ్యోతి)** ఎల్బీనగర్ మున్సిపల్ జోన్ పరిధిలోని నాగోల్ సర్కిల్11 లోని మనసురాబాద్ లో శనివారం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు( బి ఎల్ వోలు ) ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ మున్సిపల్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, నాగోల్ మున్సిపల్ సర్కిల్ 11 కమిషనర్ సంపత్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వికాస్ మహాతో మాట్లాడుతూ బిఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయాలని కొత్త ఓటర్ల నమోదు పేర్ల సవరణ చిరునామా మార్పులు తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల మేరకు స్వీకరించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్దేశిత గడువులో పూర్తిచేయాలని సేకరించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని బి ఎల్ వో లకు అవగాహన కల్పించారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అవసరం అయిన మార్పులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఏఎంసీలు బిఎల్ఓ సూపర్వైజర్లకు ఎనిమరేషన్ ఫారాలను, బిఎల్ఓ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ, ఏఈఆర్ఓ మహేందర్, ఏఎంసి నరసింహులు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు



# ప్రజలకు 'సర్' పై అవగాహన కల్పిస్తున్న తహసీల్దారు

**తలకొండపల్లి జూన్27 ప్రజాజ్యోతి** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామంలో బిఎల్ఓలు 'సర్' ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని శనివారం తలకొండపల్లి తహసీల్దారు కే.రమేష్ కుమార్ పరిశీలించారు. అనంతరం తహసీల్దారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సర్' ప్రక్రియను విజయవంతం చేయడంలో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు తమ సరైన వివరాలతో ఫారాలను పూర్తి చేయాలని సూచించారు. 'సర్' లో ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిచేసుకోవడం, కొత్తగా అర్హత పొందిన వారు తమ పేర్లు నమోదు చేసుకోవడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, వివరాల్లో మార్పులు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు తహసీల్దారు తెలియజేశారు. ప్రజలు అధికారులకు అవసరమైన వివరాలు అందించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్, జిపిఓ నరసింహ, బిఎల్ఓ రాజమణి, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.



# కార్తెలు దాటిపోతున్న కానరాని వర్షాలు

**తలకొండపల్లి జూన్27 (ప్రజాజ్యోతి)** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా వరుణుడు కరుణించకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనలో పడ్డారు. రోహిణి, మృగశిర కార్తెలు ముగిసి ఆరుద్ర కార్తె కూడా దాటిపోతున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తలకొండపల్లి మండలంలో మొలకెత్తని పత్తి,మొక్కజొన్న విత్తనాలు మండల వ్యాప్తంగా వేలాది మంది రైతులు వర్షం కోసం ఎదురుచూస్తూ ముందస్తుగా పత్తి,మొక్కజొన్న విత్తనాలు వేశారు. ఆశగా దుక్కులు దున్ని విత్తనాలు చల్లినా చినుకు జాడ లేకపోవడంతో నేలలో విత్తనాలు అలాగే ఉండిపోయాయి. భూమిలో తేమ లేక దుక్కులు ఎండిపోయి నెర్రెలు వారుతున్నాయి. దీంతో వేసిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెట్టుబడి మొత్తం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందేమోనని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# పంచాయతీ కార్యదర్శి పై డిప్యూటీ తహసీల్దార్ వార్

**–వ్యక్తిగతంగా దూషించిన డిప్యూటీ తహసీల్దార్ పై చర్య తీసుకోవాలి**

**–తాండూర్ ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శులు**




**తాండూరు జూన్ 27 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బిజ్వార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్ పై తాండూరు డిప్యూటీ తహసిల్దార్ సందీప్ దురుసుగా మాట్లాడాడని తాండూరు ఆర్డీవో కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అశోక్ తో పాటు పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు బి ఎల్ వో బాధ్యతలు నిర్వహించడంలో భాగంగా ఎస్ ఆర్ ఐ ఓటర్ల జాబితాపై సర్వే కార్యక్రమం జరుగుతుండగా తనను అనవసరంగా డిప్యూటీ తహసిల్దార్ అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. భూమికి సంబంధించిన నోటీసు జారీ విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా కల్పించుకొని ఫోన్ లో దురుసుగా మాట్లాడారని చెప్పారు. గ్రామపంచాయతీ నోటీసు జారీ విషయంపై రెవెన్యూ సిబ్బంది చేయాల్సిన విధులను కూడా తన కే అంటగంటే విషయంపై వ్యక్తి గతంగా అవమానించాడని గుర్తు చేశారు. పై విషయానుసారంగా డిప్యూటీ తాహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని తాండూర్ ఆర్డీవోకు విన్నవించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెన్గేష్ పూర్ పంచాయతీ కార్యదర్శి వీరప్ప,మల్కాపూర్ పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్, పలు గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని పరిశీలించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జూన్ 27(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 293 డివిజన్ సూరారంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్) ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బి ఎల్ ఓలో తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి సమర్థవంతంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండేలా అవసరమైన వివరాలను సేకరించాలని తెలిపారు. ప్రజలు బీఎల్ఓల ద్వారా అందించే ఎన్యుమరేషన్ ఫారమ్ ను సక్రమంగా నింపి సమర్పించాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంతోష్, సురేందర్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, శివ కుమార్, కృష్ణారెడ్డి, మౌనిక, మినాక్షి, అబ్బు, సజ్జు ఖాన్, లక్ష్మణ్, ప్రభకర్ రెడ్డి, నదీమ్ బూత్ లెవెల్ ఆఫీసర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఓటు ను కాపాడుకోని బీజేపీ కి బుద్ది చెప్పుదాం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**

**కుత్బుల్లాపూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి)** ప్రత్యేక సమగ్ర సవరణ(ా×=) పేరుతో ప్రజల ఓట్లను తొలగించి వారికి అనుకూలమైన వాళ్ళను కాపాడడానికి తీసుకువచ్చిందే సర్ అని కావున ప్రజలందరూ తమ ఓట్లను కోల్పోకుండా సర్ కార్యక్రమంలో పాల్గొని కాపాడుకొని రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కూ ని ఉన్నటువంటి బిజెపిని రానున్న ఎన్నికల్లో ఓడ కొట్టడానికి సిద్ధం కావాలని సర్ లో అందరూ పాల్గొనాలని నినాదంతో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గోడ పత్రికను నేడు షాపూర్ నగర్ లో ఆవిష్కరించడం జరిగింది. అక్రమ చొరబాటు దారు లు ఇతర దేశస్తులు మరణించిన వారి ఓట్లను తొలగిస్తున్నామని ప్రచారంతో తీసుకువచ్చిన సర్ అసలు ఉద్దేశం బిజెపికి వ్యతిరేకులు అయినటువంటి ముస్లిం, క్రైస్తవ, దళిత, బహుజనుల ఓట్లు తొలగించడమే ప్రధాన ఉద్దేశం అని అన్నారు. రాజ్యాంగంలో ఓటు పౌరుని హక్కు అని చెప్తే, ఓటరుగా చేర్చుకోవాల్సింది పోయి గతంలో ఓటర్ అయిన వారినీ కూడా అనుమానాస్పదం గా ఉంచడం, పేర్లలో చిన్న చిన్న తప్పులు ఉన్నప్పటికీ పక్కన పెట్టడం లాంటివి అనేకం జరుగుతున్నాయని దీనివల్ల నష్టపోయేది ఎక్కువగా పనిచేసి బతికే కార్మికులేనని అన్నారు. సర్ పేరుతో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వచ్చి ఫారం లు ఎప్పుడు ఇస్తారో తెలియక వారు పనులు మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని,దీనివల్ల ప్రజలకు ఆర్థిక భారమే కానీ ఎలాంటి ఉపయోగం లేదని, ఒకవేళ వారు ఫారంలో నింప లేక పోతే వారి ఓటు హక్కును తొలగించడం రానున్న రోజుల్లో ఓటు లేదనే కారణంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందని పరిస్థితి ఏర్పడుతుందని ఇదే బిజెపి యొక్క అసలు ఎజెండా అని అన్నారు. ధనవంతులు ఫారంలు సరిగ్గా నింపి ఓటు పొందితే కార్మికులు సరిగ్గా నింపలేరు కాబట్టి కార్మికులకు ఓట్లు తొలగించి ధనవంతులకు ఓట్లుంచి మళ్లీ పూర్వం రోజుల్లో ఉన్నవాడికే ఓటు,లేని వాడికి లేనట్టు తీసుకురావడమే బిజెపి,ఆర్ఎస్ఎస్ యొక్క ప్రధాన లక్ష్యమని, ఇది తెలుసుకొని ప్రజలంతా ఓటును కాపాడుకోని రానున్న ఎన్నికల్లో అదే ఓటుతో బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటిసి కార్యదర్శి బి శ్రీనివాస్ అధ్యక్షుడు హరినాథ్ రావు ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, యువజన సంఘం నాయకులు వంశీ, కీర్తి, పార్టీ నాయకులు సుంకిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# హనుమాన్ దేవాలయంలో కరెంటు ఎర్పాటు చేసిన సర్పంచ్



**తలకొండపల్లి జూన్27 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామంలో వెలసిన హనుమాన్ దేవాలయంలో భక్తులు,ప్రజలు దశాబ్దం నుండి పడ్డ ఇబ్బందులు గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ అధ్వర్యంలో శనివారం నెరవేరింది. గ్రామంలో హనుమాన్ దేవాలయం పునః నిర్మాణం చేసి పది సంవత్సరాలు గడిచిన కరెంటు సప్లై లేకపోవడంతో భక్తులు చాలా ఇబ్బంది పడ్డారని సర్పంచ్ తెలిపారు. ఇది గమనించిన గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ శనివారం తమ సొంత నిధులు రూ. 23వేల రూపాయలతో విద్యుత్ సదుపాయం ఎర్పాటు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు,భక్తులు సర్పంచ్‌కు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్,వాలీబాల్ యూత్ ప్రెసిడెంట్ పులిజాల మహేష్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు అంబటి నరసింహ,విద్యుత్ సిబ్బంది అంబటి మల్లేష్,వార్డు సభ్యులు స్వామి గౌడ్,మద్దూరి మాధవి మహేష్,కడమోని రమేష్,జాల రాము తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com